**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA


Karimnagar,Telangana | సంపుటి: 1, సంచిక: 15 | volume: 1 , Issue: 15 | మంగళవారం 12 అగష్టు 2025 పేజీలు : 8 వెల : 3.00


## తుర్కియేలో భారీ భూకంపం



తుర్కియేలోని బలికెసిర్ ప్రావిన్సులో ఆదివారం సాయంత్రం 6.1 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. దీనివల్ల 200 కి.మీ. దూరంలోని ఇస్తాంబుల్‌లోనూ భూమి కంపించింది. ఈ భూకంప తీవ్రతతో ఇస్తాంబుల్, బలికెసిర్, తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ప్రకంపనలు వచ్చాయి. పలు సిటీల్లో భవనాలు కుప్పకూలాయి. ప్రజలు ప్రాణభయంతో వీధుల్లోకి పరుగులు తీశారు. భూకంప కేంద్రం బలికెసిర్ సిటీకి 51 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో ఏర్పడినట్టు అధికారులు ప్రకటించారు. సిందిర్గి పట్టణంలో దాదాపు 16 భవనాలు కూలిపోయినట్లు స్థానిక మీడియా పేర్కొంది. శిథిలాల కింద చిక్కుకొని ఓ యువతి మృతిచెందిందని అధికారులు తెలిపారు. భూకంపం ధాటికి 29 మందికి తీవ్రగాయాలయ్యాయి. శిథిలాలను తొలగించేందుకు రెస్క్యూ సిబ్బంది కృషి చేస్తున్నారు. అయితే, ఇప్పటివరకూ ప్రాణనష్టం జరిగినట్టుగా ఎలాంటి సమాచారం అందలేదని, ఆయా ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తుర్కియే ప్రభుత్వం వెల్లడించింది

## కరీంనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం




పకడ్బందీ ప్రణాళికతో కరీంనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, ఒక మాడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన సుడా వాణిజ్య భవన సముదాయ నిర్మాణం, ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ ఆధునీకరణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ హాజరయ్యారు. దాదాపు 4.79 కోట్లతో మౌలిక వసతుల కల్పన,ఆధునీకరణ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. కరీంనగర్ నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. నాలుగు కోట్లతో సుడా వాణిజ్య భవన నిర్మాణాన్ని చేపడుతు న్నామని తెలిపారు. ప్రస్తుతం రెండు కోట్లు మంజూరు అయ్యాయనీ, వాటితో పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ పనులు 79 లక్షలతో చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించిన పనులు నాణ్యతతో చేపట్టేలా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలని సూచించారు. పనులు వేగవంతంగా చేపట్టి త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నగరంలో మిగిలిపోయిన పనులకు ఒక ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామనీ, ఆ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చూస్తామన్నారు. అదేవిధంగా కరీంనగర్ కు తలమానికంగా నిలిచే మానేర్ రివర్ ఫ్రంట్ పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కరీంనగర్ శాతవాహన యునివర్సిటీ లో తాము ఏర్పాటు చేసిన గ్రూపులతోనే యూనివర్సిటీ రన్ అయిందనీ, తమ ప్రభుత్వం వచ్చాక శాతవాహన యూనివర్శిటీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, ఆర్ డి ఓ మహేశ్వర్ మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, మృత్యుంజయం, జిల్లాఅధికారులు, మాజీ కార్పొరేటర్లు తదితరులుహాపాల్గొన్నారు

## హైదరాబాద్‌పై వరుణుడి పంజా

- ట్రాఫిక్ జామ్‌తో వాహనదారుల నరకయాతన...
- నగరంలో పలు ప్రాంతాల్లో వర్షం...
- పలుచోట్ల రోడ్లపై నిలిచిన వర్షపు నీరు...
- ఆఫీసులు ముగించుకుని ఇంటికెళ్లే సమయంలో వరుణ ప్రతాపం..
- పలు చోట్ల ట్రాఫిక్ జామ్‌తో వాహనదారుల ఇబ్బందులు...

మిగితా 7లో...

## విదేశీ అక్రమ వలసదారుల తొలగింపుపై
# ఇసి వాదన అర్థరహితం




న్యూఢిల్లీ : బీహార్‌తో ప్రారంభించి దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)ను చేపట్టబోతున్నట్లు ఎన్నికల సంఘం జూన్ 24న ఒక ప్రకటన చేసింది. అందుకు అనేక కారణాలు చూపింది. విదేశీ అక్రమ వలసదారుల పేర్లు ఓటర్ల జాబితాలలో ఉండడం వాటిలో ఒక కారణం. ఈ వాదనలో ఏ మాత్రం పస లేదని కొన్ని పరిణామాలు రుజువు చేస్తున్నాయి. 2024లో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి ఎన్నికల సంఘం చెప్పిన విషయాన్ని ఇక్కడ ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. భారత పౌరులు కాని వారు ఓటర్లుగా నమోదు కాకుండా అడ్డుకోవడానికి

మిగితా 7లో...

## నా మంత్రి పదవిని రాష్ట్ర ముఖ్య నేతలు అడ్డుకున్నారు



– ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి...

హైదరాబాద్: ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా.. రేవంత్ రెడ్డిపై విరుచకపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనకు మంత్రి పదవి ఇస్తామన్న హామీని అమలు చేయకుండా రాష్ట్ర ముఖ్య నేతలు అడ్డుకున్నారని మండిపడ్డారు. తనకు మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయాన్ని మీడియా ద్వారా ప్రజలకు వివరించినందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు రాజగోపాల్ రెడ్డి 'ఎక్స్' వేదికగా ధన్యవాదాలు తెలిపారు. తనకు మంత్రి పదవిపై హైకమాండ్ మాట ఇచ్చిన విషయం సహా.. కొందరు అడ్డుకుంటున్నారనే వాస్తవాలను భట్టి బయటపెట్టారని చెప్పారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదన్నారు. ప్రజలుకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కారు అమలు చేయాలని, అవినీతి రహిత పాలన అందించాలని కోరుతున్నానని పేర్కొన్నారు. తెలంగాణ సమాజ ఆకాంక్షలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని ఆశిస్తున్నానట్లు స్పష్టం చేశారు.

## రైతు బీమా దరఖాస్తుకు
# 3 రోజులే అవకాశం

- మూడు రోజుల్లో ముగియనున్న రైతు బీమా దరఖాస్తుల గడువు...
- కొత్త పాస్ పుస్తకదారులకు అవకాశం...
- జూన్ 5వ తేదీ నాటికి పట్టా పుస్తకం కలిగిన వారికి వెసులుబాటు...

రైతుబీమా
RYTHU BIMA
FARMER'S INSURANCE

అన్నదాత కుటుంబానికి ఆర్థిక భరోసాగా నిలుస్తున్న రైతు బీమా పథకం దరఖాస్తుకు మరో మూడు రోజులు మాత్రమే ఉంది. 2018లో ప్రారంభమైన ఈ పథకంతో అనేక మంది రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరింది. ఆగస్టు 13వ తేదీలోపు అర్హులైన కర్షకులు పేర్లు నమోదు చేసుకోవాలి. ఒక సంవత్సరం వరకు బీమా కాల పరిమితి ఉంటుంది. కాగా ఈసారి ఈ పథకం ప్రారంభం ఒక నెల ఆలస్యమైంది. రెండు రోజుల్లోనే అర్హులైన రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరణ, యాప్‌లో వివరాల నమోదు ప్రక్రియ చేపట్టేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. 1966 నుంచి 2007 మధ్య కాలంలో జన్మించిన వారు రైతు బీమా పథకానికి అర్హులు. అలాగే పట్టాదారు పాసుపుస్తకం కలిగిన వారై ఉండాలి. దరఖాస్తు సమయంలో పట్టాదారు పాస్ పుస్తకం, ఆధారు కార్డు, బ్యాంకు ఖాతా వివరాలను సంబంధిత ఏఈవోలకు ఇవ్వాలి. ఏవైనా సవరణలు ఉంటే ఈ నెల 12లోగా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి చేసుకునే వెసులుబాటు ఉంది. రైతుల సహజ మరణం లేదా ఏ కారణం వల్ల మరణించినా వారి కుటుంబానికి రూ.5 లక్షల బీమా మొత్తాన్ని ప్రభుత్వం అందజేస్తుంది. ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది.జూన్ 5వ తేదీ నాటికి పాస్ పుస్తకం పొందిన వారు మాత్రమే రైతు బీమా పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ సంచాలకులు గోపీ తెలిపారు. రైతు బీమా దరఖాస్తు ఈ నెల 14తో గడువు ముగుస్తున్నందున అంతకు ముందే కొత్త పట్టాదారులను నమోదు చేసేందుకు వ్యవసాయ శాఖ ఈ నెల 13 నాటికే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ ఆదేశించింది. కొత్త పట్టాదారులను గుర్తించి వారికి సమాచారం ఇవ్వాలని తెలిపింది. 9, 10 తేదీల్లో శనివారం, ఆదివారం సెలవు రోజులు అయినందున నమోదు వీలు కాలేదు. అలాగే రాష్ట్రంలో భారీ వర్షాలు, పొలం పనుల దృష్ట్యా రైతులు ఈ నెల 13 వరకు దరఖాస్తు చేసుకోవడం కాస్త కష్టమైన పనే. దీంతో దరఖాస్తు గడువు ఈ నెల 20 వరకు పెంచాలని రైతులు కోరడంతో వ్యవసాయ శాఖ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది.

## బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందాలు



కరీంనగర్ : మేడిగడ్డ ప్రాజెక్ట్ లాంటి సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ విచారణలో రాజకీయ జోక్యం లేదని క్లారిటీ ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌పై అధికారులే విచారణ చేస్తున్నారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్‌తో లోపాయికారిగా ఒప్పందం చేసుకుందని విమర్శించారు. తమ మేనిఫెస్టోలోనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జ్యూడీషనల్ ఎంక్వైరీ వేస్తామని చెప్పామని.. అన్నట్లుగానే వేశామని గుర్తుచేశారు. ఇవాళ(సోమవారం) మంత్రి శ్రీధర్ బాబు కరీంనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలపై తమకు నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. జంతర్ మంతర్ వద్ద తమ నిరసన ధర్నాకు బీజేపీ ఎంపీలు ఎందుకు మద్దతు పలకలేదని ప్రశ్నించారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడితే జనం నమ్ముతారా అని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణకు ఎవరినీ పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని వెల్లడించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నిర్ణయం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పాలనతో తెలంగాణలో
# తీవ్ర ఆర్థిక సంక్షోభం



హైదరాబాద్ : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాగ్ క్వార్టర్లీ రిపోర్టుపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాగ్ త్రైమాసిక నివేదిక ప్రకారం రాష్ట్ర ఆదాయం బాగా తగ్గింది అని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గడం ప్రమాద ఘంటికలను మోగిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో ఆర్థిక రంగం దెబ్బతింటోంది. ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయకుండా, ఒక్క ప్రాజెక్టు కట్టకుండా, విద్యార్థులకు మంచి భోజనం పెట్టకుండా, అప్పులతో ఏం చేస్తున్నారో ప్రభుత్వం బయటపెట్టాలి. ఆరు గ్యారంటీల అమలు సంగతేమో కానీ.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీగా ఖతం పట్టించింది అని కేటీఆర్ మండి పడ్డారు. కాగ్ ఇచ్చిన తాజా నివేదికలోని అంశాలను ప్రస్తావన, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తలకిందులైంది. రాష్ట్ర ఆదాయం తగ్గుతుంటే.. అప్పులు మాత్రం పెరుగుతున్నాయి. ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా కట్టలేదు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఆటో పైలట్‌లో ఉందని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు ఈ పరిస్థితిపై ఏం సమాధానం చెబుతారు.. అని కేటీఆర్ని లదీశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడానికి ప్రభుత్వం దగ్గర ఎలాంటి ప్రణాళిక ఉందో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు.

# రైతులకు యూరియా కొరతను తీర్చాలి



**చందుర్తి మండలం, ఆగష్టు 11(మన వార్త ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలని కిసాన్ మోర్చా చందుర్తి మండల అధ్యక్షులు చింతకుంట సాగర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ, రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఎకరానికి ఒక బస్తా అని చెబుతున్న ప్రభుత్వం దానికి సరిపడా యూరియా కూడా సరఫరా చేయడం లేదు. మాటి మాటికీ కేంద్ర ప్రభుత్వంపై నిందలు వేయడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక యూరియా బస్తా కు 2100 సబ్సిడీ ఇస్తుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం యూరియా ను తక్షణమే సరఫరా చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చేయాలనీ కోరారు.

# గోడిగార్ పల్లి లో రేషన్ కార్డులు పంపిణీ



**జహీరాబాద్ ఆగష్టు 11 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గం మొగుడం పల్లి మండలం గొడిగార్ పల్లి గ్రామంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిద్ధారెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు సురేఖ, విజయలక్ష్మి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, గ్రామ డీలరు ఎస్ శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు టి సిద్దయ్య, టి బిచ్చప్ప మాజీ ఎంపిటిసి, శాలివాన్, చింటూ మొగుడంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు విఠల్ గౌడ్ పాల్గొన్నారు.

# 300 మీటర్ల జాతీయ జెండాతో భారీ తిరంగా ర్యాలీ...



**రామాయంపేట ఆగష్టు 11(మనం వార్త ప్రతినిధి నరేందర్)** 75వ స్వాతంత్ర దినోత్సవ ఉత్సవాలలో భాగంగా రామాయంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో 300 మీటర్ల జాతీయ జెండాతో భారీ తీరంగ ర్యాలీ నిర్వహించారు, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి మొదలుకొని గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు స్థానిక చత్రపతి శివాజీ, అంబేద్కర్, స్వామి వివేకానంద విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగార్యాల నిర్వహించారు, జాతీయ జెండాను ఎగరవేదం దేశభక్తిని చాటుకుందాం అంటూ నినాదాలు చేస్తూ పలు ప్రైవేట్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్, కామారెడ్డి ప్రభారీ గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు లు మాట్లాడుతూ భారతదేశాన్ని విదేశీ ముష్కరులు 200 సంవత్సరాలు పరిపాలించారని, యావత్ భారత దేశ ప్రజలు ఏకమై మన దేశాన్ని మనమే పరిపాలించుకోవాలనే ఉద్దేశంతో ఈ దేశంలో ఉన్న విదేశీయులను పారద్రోలాలని భారతీయులంతా ఏకమై చాలా సంవత్సరాల పోరాట ఫలితమే జెండా వందనం అని ఆయన అన్నారు, భారతదేశం యొక్క ఖ్యాతిని పెంపొందించాలని ఉద్దేశంతో గత 11 సంవత్సరాల నుంచి భారత దేశ చరిత్ర తెలిసే విధంగా నరేంద్ర మోడీ పారిపోలిస్తున్నారని వారన్నారు, మన దేశ పౌరులు గౌరవంగా బ్రతకాలంటే దేశం బాగుండాలంటే దేశంలో ప్రజలంతా బాగుండాలని భారతదేశం బార్డర్లో సైనికులు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా భారతదేశాన్ని జాతి కోసం ఏ దేశం బార్డర్లోకి వచ్చిన వారిని వెంటనే కనిపెట్టి హతమార్చడం జరుగుతుందని వారు తెలిపారు, ఆపరేషన్ సింధూరి పేరుతో ముష్కరులను చంపడం జరుగుతుందని ఆయన అన్నారు, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులను స్మరించడం అలాగే భారతిని అభివృద్ధి దర్శనం నడపడానికి స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే దిశగా స్వదేశీ జాగరణ వంటి కార్యక్రమాలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు, తిరంగా ర్యాలీలో ప్రతి ఒక్కరు కుల మతాలకతీతంగా పార్టీలకతీతంగా నిర్వహించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్, కామారెడ్డి ప్రభరి గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న మైన శ్రీనివాస్, %మీచీ% రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, ఓబిసి జిల్లా అధ్యక్షులు గడ్డం కాశ్నాథ్, రామాయంపేట మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్, రామయంపేట పట్టణ ఇన్చార్జి వెలుముల సిద్ధిరాములు, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, రామయంపేట పట్టణ అధ్యక్షులు అవినాష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మన్నే ప్రవీణ్, మహిళా మోర్చా నాయకురాలు లావణ్య, మంజుల, బిజెపి సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, నాగరాజు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేస్తున్న ఏకైక యూనియన్ డిజెఎఫ్...

**– డిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు గంధం రవికుమార్...**



**దేవరకద్ర,ఆగష్టు 11(మన వార్త ప్రతినిధి)** వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల సాధనకు నిజాయితీగా అంకితభావంతో పనిచేస్తున్న ఏకైక యూనియన్ డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్(డిజెఎఫ్)అని డిజెఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు గంధం రవికుమార్ అన్నారు. ఆదివారం డీజేఎఫ్ 5వ మహాసభ పెద్దపల్లిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్. అర్. కే గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ చైర్మన్ జనం పవర్,వాస్తవం పేపర్ వ్యవస్థాపకులు,డిజేఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి బండారి మారుతి,ప్రధాన సంపాదకులు,డీజేఎఫ్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మనసాని కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన జనం పవర్ జిల్లా సాఫ్ట్ రిపోర్టర్గంధం రవికుమార్ ను డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డీజేఎఫ్) జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. అనంతరం శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్... మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కావాలంటే పెన్నులే గన్నులై గర్జించాలని అన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల సాధనకు అలుపెరుగని పోరాటం చేస్తుంది. చిన్న,పెద్ద పత్రికల తారతమ్యం లేకుండా ఆక్రిడిటేషన్ల తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టుల హక్కులకై పోరాడుతున్న ఏకైక యూనియన్ డిజెఎఫ్ అని అన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాలకు కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య,ఉచిత వైద్యం,హెల్త్ కార్డుల జారీ,ఇన్సూరెన్స్ లాంటి ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళున్నామని అన్నారు. పాత్రికేయులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు పాత్రికేయులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని అన్నారు. విధి నిర్వహణలో ప్రమాదాలకు గురై అంగవైకల్యం కలిగిన వారికి,చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జర్నలిస్టులకు ప్రకటించిన రాయితీలు, పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఫోర్త్ ఎస్టేట్ గా పనిచేస్తున్న పత్రిక రంగంలోని పాత్రికేయులకు పత్రిక సంస్థలు జారీ చేసిన ఐడి కార్డులను ప్రామాణికంగా తీసుకొని ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని కోరారు. పేదరికంలో మగ్గుతున్న జర్నలిస్టుల కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు పది లక్షల ఇన్సూరెన్స్ కల్పిస్తున్న ఏకైక సంఘం డీజేఎఫ్ అని, డిజేఎఫ్ సంఘం బలోపేతానికి,జర్నలిస్ట్ ల అభివృద్ధికి జిల్లా అధ్యక్షునిగా నా వంతు సహకారం అందిస్తానని గంధం రవికుమార్ తెలిపారు.

# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..



**–ప్రజావాణికి 114 దరఖాస్తులు....**

**వేములవాడ , ఆగస్టు 11 (మన వార్త ప్రతినిధి నందు రావు)** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించే దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 114 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 36, గృహ నిర్మాణ శాఖకు 26, డీఆర్డీఏ 20, ఉపాధి కల్పన శాఖకు 7, పంచాయితీ, సంక్షేమ శాఖలకు 5 చొప్పున, పౌర సరఫరాల శాఖకు 4, సెస్ కు 3, ఎస్డీసీ, మున్సిపల్ కమీషనర్ సిరిసిల్ల కు 2 చొప్పున, వ్యవసాయ, వైద్యారోగ్య, విద్యా శాఖ, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ శేషాద్రి జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి ఎమ్మెల్యే చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**మేడ్చల్ మల్కాజ్గిరి ,జిల్లా ఆగస్టు 11 మన వార్త ప్రతినిధి అంతోని:**మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్)(ఎల్ ఓ సి ) చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను మల్కాజ్గిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి స్వయంగా లబ్ధిదారుల చేతికి అందజేశారు. వివిధ డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు చెక్కులు అల్వాల్,డివిజన్,వెంకటాపురం డివిజన్,వినాయక్ నగర్ డివిజన్ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, చందు, బాలకృష్ణ, ఎం.ఆర్. శ్రీను, సంపత్ యాదవ్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అందించే సహాయం ఎంతో ఉపయోగకరమైంది. ప్రతి అర్హుడికి ఈ సాయం అందేలా కృషి చేస్తాం అనిపేర్కొన్నారు.

# జమ్మికుంట ఎక్సైజ్ సీఐ పై ప్రజావాణిలో ఫిర్యాదు..




**జమ్మికుంట, ఆగస్టు 11(మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట ఎక్సైజ్ సీఐ పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్.( ప్రజా పంథా) పిడిఎస్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరంసిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా ) పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ మాట్లాడుతూ జమ్మికుంట, ఇల్లంతకుంట , వీణవంక మండల పరిధిలోని వైన్ షాప్ లలో నుండి బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్న వైన్ షాప్ ల లైసెన్స్ రద్దు చేయాలని బెల్ట్ షాపుల పైన చర్యలు తీసుకోవాలని పలుమార్లు ఎక్సైజ్ సిఐ కి ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఎక్సైజ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిర్యాని సెంటర్లలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో, హొటల్లో,కిరాణా షాప్ లో విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నారని, గ్రామాలలో ఉన్న బెల్టు షాపులలో అధిక ధరలకు మద్యం అమ్ముతున్నారని, బెల్టు షాపులు వైన్ షాపులను తలపిస్తున్నాయని, బెల్టు షాపులలో మద్యం ఏరులై పారుతున్నా పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్న వైన్ షాపుల లైసెన్సులు రద్దు చేసి బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధించిన ఎక్సైజ్ అధికారాలు నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారి పైన శాఖ పరమైన చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ధీరజ్ మల్లేష్ తదితరులుహొపాల్గొన్నారు.

# వాహనాల [లారీలు] వేగాన్ని నియంత్రించాలి



**–సామాజిక కార్యకర్త మామిడిపెల్లి రమేష్...**

**ములుగు ఆగస్టు 11 మనవార్త**

ఇసుక లారీలను వాహనాల అతివేగాన్ని నియంత్రించాలని సామాజిక కార్యకర్త మామిడిపెల్లి రమేష్ సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. మల్లంపల్లిలోని కెనాల్ బ్రిడ్జి కుంగిపోవడంతో ఇసుక లారీలను జంగాలపల్లి నుండి వెంకటాపూర్ వైపు మళ్ళిస్తుండంతో వాహనాల రద్దీ ఎక్కువగా పెరిగింది. దానికి తోడు లారీలు అధిక లోడుతో అతివేగంగా వస్తున్నాయని రమేష్ అన్నారు. లారీలు అధిక లోడుతో వస్తుండంతో రోడ్లు గుంతలు పడుతున్నాయని, దానికి తోడు లారీలు అతివేగంగా వస్తుండంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. ఇలాంటి తరుణంలో వాహనాల వేగాన్ని నియంత్రించాలని అధికారులనుహొరమేష్ కోరారు.

# కలెక్టర్, ఎస్పీకి వినతిపత్రం సమర్పించిన రామన్నపేట వాసులు




**మల్యాల, ఆగష్టు 11(మన వార్త ప్రతినిధి)** మల్యాల మండలం రామన్నపేట, నూకపల్లి గ్రామాల మధ్య సరిహద్దు వివాదం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో రామన్నపేట గ్రామానికి చెందిన వందలాది మంది స్థానికులు పెద్దఎత్తున సోమవారం జగిత్యాల కలెక్టర్, ఎస్పీకి వినతి సమర్పించారు. రామన్నపేట గ్రామపంచాయతీ పర్మిషన్తో నిర్మించిన భవనాలపై ఉన్న బోర్డులను తొలగించవలసినదిగా బెదిరింపులకు పాల్పడిన నూకపెల్లికి చెందిన పలువురిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షులు పన్నాల మహేందర్ రెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, గడ్డం మల్లారెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి, పోచమ్మల్ల ప్రవీణ్, అజారుద్దీన్, హెూలీ మహమ్మద్, కోరుట్ల మురళి, నరసింహారెడ్డితో పాటు, పెద్ద ఎత్తున గ్రామస్తులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికలు ఆవిష్కరణ..



**హుజురాబాద్,జమ్మికుంట, ఆగస్టు 11( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ పట్టణంలోని స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో ప్రబోధా సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో హుజరాబాద్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో టెట్రా స్కూల్ ఆవరణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆగస్టు నెల శనివారం 16 వ తేది వరకు శ్రీకృష్ణుని పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అనంతరం 19వ తేదీ మంగళవారం రోజున ఊరేగింపు నిర్వహిస్తున్నట్లుగా వారు తెలిపారు. ఈ వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను హుజురాబాద్ పట్టణ సిఐ కరుణాకర్ ఆవిష్కరించారు. కమిటీ నిర్వాహకులు సభ్యులు ముఖ్య అతిథిలుగా రావాలని సిఐ ని కోరారు. అనంతరం వేడుకలకు రమ్మని ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలు అందించడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్య క్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సమితి-ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి,సభ్యులు సతీష్ చారి, గోపికృష్ణ, తిరుపతి, సంతోష్, శ్రీదేవి, రాధిక, పాల్గొన్నారు

## ఆల్బం డోజల్ టాబ్లెట్స్ అందజేసిన మండల వైద్యాధికారి...



**చిన్న శంకరంపేట ఆగష్టు 11 (మన వార్త ప్రతినిధి నరేందర్)** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని అంగన్వాడి, ప్రభుత్వ పాఠశాలలతో పాటు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఆల్బండోజల్ మాత్రలను మండల వైద్యాధికారి డాక్టర్ సాయి సింధు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ సాయి చందు మాట్లాడుతూ ఒకటో సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు అందజేయడం జరిగిందని ఎవరైనా మిగిలిపోతే వారికి ఈ నెల 18వ తేదీన అందించడం జరుగుతుందని తెలిపారు, ఆల్బండోజల్ మాత్రలు వేసుకుంటే అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటుందని రక్తం వృద్ధి చెందుతుందని రోగ నిరోధక శక్తి పెంపొందిస్తుందని ఆమె తెలిపారు, ప్రతి ఒక్కరు తమ పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు తినిపించాలనిహొఆమె తెలిపారు.

## మా ఊరు రోడ్డు బాగు చెయ్యండని కలెక్టర్ కు యువకుల వినతి



**జహీరాబాద్, ఆగష్టు 11 (మన వార్త):** మా ఊరి రోడ్డును బాగు చేయండని పైడి గుమ్మల్ గ్రామ యువకులు జిల్లా పాలనాధికారికి వినతి పత్రం ఇచ్చినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ నియోజక వర్గం కోహీర్ మండలం పైడి గుమ్మల్ గ్రామ రోడ్డు పూర్తిక ధ్వంస మైందని, మా రోడ్డు నరకంగా మారిందని, చినుకులు పడితే రోడ్డు పై చెరువులు తలపిస్తున్నాయని వాపోయారు. వాహనాల పై ప్రయాణాలకు, రోడ్డు సమస్య వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రామ యువకులు జిల్లా కలెక్టర్ కు మొర పెట్టుకున్నారు. రోడ్డుకు ఇరు వైపులా ముళ్ళ పొదలు ఉండటంతో వాహనాలు ముందుకు వెళ్ళలేక పోతున్నాయని వాపోయారు. గ్రామ రోడ్డు సమస్యను ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు ఎవ్వరూ కూడా పట్టించుకోవడం లేదని విచారం వ్యక్తం చేశారు. అమ్మా... మా రోడ్డు పనులను త్వరగా ప్రారంభించి, మా ఊరి ప్రజల కష్టాలు, నష్టాలు తీర్చాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు చీమల ప్రశాంత్, అనిల్ కుమార్, బడే రమేష్, కాడి వినయ్ కుమార్, దప్పు సుమన్, బందెల ప్రశాంత్, కొత్తూరు మోహన్, ఎర్రోని మోహన్, ఎర్రోని మోజస్, బడే శ్రవణ్, బడే వినోద్, ఒన్నపురం దేవేందర్ తదితరులుపాల్గొన్నారు.

## కౌకూర్ భారత్ నగర్‌లో కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 11 మన వార్త ప్రతినిధి అంతోని:** అల్వాల్ సర్కిల్ లోని 133 డివిజన్ భరత్ నగర్ లో మైనాంపల్లి హనుమంత్ రావు ఆదేశాల మేరకు కౌకూర్ భారత్ నగర్ లోని రెండు వీధుల్లో స్ట్రీట్ లైట్స్ త్రీ-ఫేస్ కరెంట్ లైన్ ఏర్పాటు కోసం నాలుగు కొత్త విద్యుత్ స్తంభాలను ఇన్‌స్టాల్ చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన 133వ డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ కి భారత్ నగర్ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తుడిమెల్ల మల్లికార్జున్ ఈ సందర్భంగా మాట్లాడుతూ,ప్రాంత ప్రజల సౌకర్యం కోసం ఈ తరహా పనులు వేగంగా జరుగుతుండటం అభినందనీయం అనిపేర్కొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించిన వైద్యాధికారి...



**నిజాం పేట ఆగష్టు11(మన వార్తా ప్రతినిధి నరేందర్)** నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం నూలి పురుగుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థులకు ఆల్బండోజల్ ట్యాబ్లెట్లు డాక్టర్ సాయి కృష్ణ అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 11 నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు ఆల్బండోజల్ ట్యాబ్లెట్ ను అందించామన్నారు. ఈ టాబ్లెట్ ద్వారా ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా రక్తం వృద్ధి చెందుతూ రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యాదగిరి, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మహేందర్, ఉపాధ్యాయులు రవీందర్,శ్రీనివాస్ చారి, రమేష్ దేవయ్య, వెంకటస్వామి, ఆశ వర్కర్లు అనిత,బాలమణి,పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసిన డాక్టర్ రవి కుమార్...




**నార్సింగ్ ఆగష్టు 11 (మన వార్త ప్రతినిధి నరేందర్)** నార్సింగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సోమవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. పాఠశాల లో మండల వైద్యాధికారి డాక్టర్ రవి కుమార్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నార్సింగి తహశీల్దార్ గ్రేస్ బాయి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డా. రవికుమార్, డా. వైశాలి, తహశీల్దార్ గ్రేస్ బాయి, ఎంపీడీఓ ఆనంద్, ఎంఈఓ గంగా బాయి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు పూర్ణ చందర్, ఉపాధ్యాయ బృందం పిల్లకు మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్, మాట్లాడుతూ ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు కలిగిన వారికి ఏడాది కి రెండు సార్లు నులి పురుగుల నిర్మూలన కోసం మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఈ సమస్య ఎక్కువగా పిల్లలలో ఉంటుందని, అందుకే పాఠశాలల లో పిల్లలకు మందులు అందిస్తారని అన్నారు. నులి పురుగులు ఎక్కువ శాతం చేతులను శుభ్రం చేయకుండా తినడం వల్ల, అపరిశుభ్ర మైన నీరు త్రాగడం వల్ల వస్తాయని, చెప్పులు లేకుండా మట్టి లో తిరగడం వల్ల కూడా వస్తాయని అన్నారు. కడుపులో నులి పురుగులు ఉండడం వల్ల రక్త హీనత సమస్య వస్తుందని, దీంతో పిల్లల లో ఎదుగు దల క్షీణించి పోతుందని, అనేక రకమైన ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. నులి పురుగులు అంటు వ్యాధి కాదని, కానీ ఒకరు త్రాగిన నీటిని వేరే వారు తాగితే కూడా వచ్చే అవకాశం ఉందని అన్నారు. నులి పురుగుల నిర్మూలన కోసం ఆల్బెన్డాజోల్ మందును ఇస్తారని ఇది మాత్రల రూపంలో ఉంటుందని, ఈ మాత్రలను నమిలి మాత్రమే తినాలని అన్నారు. రెండు సంవత్సరాల లోపు పిల్లలకు ఈ మాత్రలను పొడి చేసి, ఆ పై వయసు వారు నమిలి తీసుకోవాలని అన్నారు. బడి పిల్లలకు మధ్యాహ్నం భోజనం చేశాక ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రతి విద్యార్థి మాత్రను తీసుకునేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం పాఠశాల కు హాజరు కాని, జ్వరం, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి తిరిగి 18 న పాప్ అప్ డే గా మాత్రలు ఇవ్వాలని అన్నారు. నులి పురుగుల నివారణ కోసం ఎల్లప్పుడూ చేతి గోళ్ళను ఎప్పటికప్పుడు కత్తరించు కోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛమైన నీటిని తాగాలని, పండ్లు కూరగాయలు తినే ముందు వాటిని నీటితో శుభ్రంగా కడిగిన తర్వాతే తినాలని అన్నారు. భోజనం చేసేముందు, మలవిసర్జన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుగు కోవాలని విద్యార్థులకు సూచించారు. ఆహార పదార్థాలపై ఎప్పుడూ మూత లను కప్పి ఉంచాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నెహ్రూ యువ కేంద్రం, మై భారత్ ఆధ్వర్యంలో వ్యాసరచన ఉపన్యాస పోటీలు



**చందుర్తి, ఆగష్టు 11. మన వార్త ప్రతినిధి** నెహ్రూ యువ కేంద్రం, మైభారత్ ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అను విషయంపై వ్యాసరచన, ఉపన్యాస పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధి గంగిపల్లి స్వామి, కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి వైస్ ప్రిన్సిపాల్ కృష్ణ, పూర్వ విద్యార్థి సంఘం నాయకులు నంద్యాడపు వెంకటేష్,పొంశెట్టి రాకేష్, గుగ్గిళ్ళ సాగర్, మేడిశెట్టి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణకై కట్టుబడి ఉండాలని సమాజంలో పర్యావరణ పరిరక్షణకై ప్రతి వ్యక్తికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థుల దేనని, భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు తల్లి పేరు మీద ఒక మొక్క అనే నినాదంతో ప్రతి వ్యక్తి ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్లాస్టిక్ వాడకాన్ని తక్కువ చేయాలని, దేశ అభివృద్ధిలో పర్యావరణ పాత్ర కూడా ముఖ్యమైనదని అన్నారు. వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమం అనంతరం కళాశాల ఆవరణలో విద్యార్థులతో మొక్కలు నాటించారు.

## వేములవాడలో శత (100) వార హనుమాన్ చాలీసా యజ్ఞ మహోత్సవం..




**వేములవాడ , ఆగస్టు 11 (మన వార్త ప్రతినిధి నందు రావు)** వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామి సన్నిధానంలో హనుమాన్ భక్తుల ఆరాధనకు మరో అద్భుత ఆధ్యాత్మిక వేడుక సిద్ధమవుతోంది. హిందూ ఉత్సవ సమితి, ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం జరుగుతున్న హనుమాన్ చాలీసా పారాయణం 99 వారాలు విజయవంతంగా పూర్తి చేసుకొని, రాబోయే ఆగస్టు 12వ తేదీ మంగళవారం 100వ వార మహోత్సవంగా ఘనంగా జరగనుంది. ఉదయం నగర సంకీర్తనతో ప్రారంభంమంగళవారం ఉదయం 8 గంటలకు శ్రీ రాజరాజేశ్వర స్వామి గుడి ముందు నుండి శ్రీ భీమేశ్వర ఆలయం వరకు నగర సంకీర్తన నిర్వహించనున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రధాన కార్యక్రమంగా 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం జరగనుంది. భక్తుల విశేష పాల్గొనాలని పిలుపు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు మోటూరి మధు , గడప కిషోర్ రావు మాట్లాడుతూ,భక్తి శ్రద్ధలతో ఈ మహా పారాయణంలో పాల్గొని, శ్రీ ఆంజనేయ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరుకుంటున్నాం" అని హిందూ ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు. ప్రసాద వితరణమహోత్సవం అనంతరం భక్తులకు మహా ప్రసాద వితరణ నిర్వహించబడుతుంది. ఈ ప్రత్యేక వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించాల్సిందిగా నిర్వాహకులు మోటారి మధు,గడప కిషోర్ రావు,కొక్కు గోపాల్ తదితరులు ఆహ్వానంపలికారు.

## బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు అందుకున్న టి. రమేష్



**కుత్బుల్లాపూర్, ఆగష్టు 11( మన వార్త ప్రతినిధి రాజు)** హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ కమిటీ ఆధ్వర్యంలో అందించే ప్రతిభ పురస్కారాలలో సోషల్ సర్వీస్ విభాగంలో బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు కుత్బుల్లాపూర్ జర్నలిస్ట్ టి రమేష్ కు లభించింది. ఆదివారం రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో మానేపల్లి జ్యువెలర్స్ అధినేత, స్వర్ణగిరి దేవాలయము వ్యవస్థాపకుడు అయినా మానేపల్లి రామారావు మరియు తెలంగాణ ఆర్య వైశ్య ఫెడరేషన్ ఛైర్మెన్ కల్వ సుజాత తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు ఈ అవార్డు ను అందజేశారు. గత 30 సంవత్సరాలు గా జర్నలిస్టుగా పనిచేస్తూ ప్రజాసమస్యలపై, ఆధ్వవిధంగా జర్నలిస్టుల సమస్యలపై అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు. నాటి ఉమ్మడి నల్లగొండ నేడు యాదాద్రి జిల్లలో వార్త, మరియు ఆంధ్రజ్యోతి పత్రికలో పనిచేశారు. ప్రస్తుతం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జర్నలిస్టుగా పనిచేస్తున్న టి రమేష్ కు బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు రావడం సంతోషంగా ఉందని పలువురు ప్రజాప్రతినిధులు అయనను అభినందించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సుభాష్ నగర్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, జీడీమెట్ల సి ఐ జి మల్లేష్ లు జర్నలిస్ట్ టి రమేష్‌ను అభినదించారు.

## మధ్యవర్తిత్వం పోస్టర్ ను ఆవిష్కరించిన న్యాయమూర్తి



**-మధ్యవర్తిత్వల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవచ్చు...**
**-జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వీ. మాధవి లత....**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి** మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలను స్నేహపూర్వకంగా పరిష్కరించు కోవచ్చునని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వీ. మాధవి లత సూచించారు. 90 రోజుల మధ్యవర్తిత్వపు కాంపెయిన్ లో భాగంగా జిల్లా న్యాయ అధికార సంస్థ కార్యాలయంలో సోమవారం మధ్యవర్తిత్వ న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా న్యాయ సేవలు సంస్థ కార్యదర్శి మాధవి లత మాట్లాడారు. న్యాయ స్థానాలకు వెళ్లకుండా మధ్య వర్తిత్వ ప్రక్రియ ద్వారా వైవాహిక , వాణిజ్య , సివిల్ , డబ్బుకు సంబంధించిన వివాదాలను పరిష్కరించుకోవచ్చును అని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా సమయం , డబ్బు ఆదా అవు తుందఅని , ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మధ్యవర్తిత్వం పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సభ్యులు నాయకం రమేష్ కుమార్, మధ్యవర్తిత్వ న్యాయవాదులు రాజిరెడ్డి, నాగేంద్రమ్మ, సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ




**-పంపిణి చేసిన మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పరమేశ్వరి డాక్టర్ నరేష్.....**

**కొడిమ్యాల ఆగస్టు 11 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్** కొడిమ్యాల మండల కేంద్రం లోని ప్రభుత్వ హైస్కూల్,మోడల్ స్కూల్, మరియు జూనియర్ కళాశాలలో ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు. కొడిమ్యాల ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ పరమేశ్వరి డాక్టర్ నరేష్ సిహెచ్ఓ రాజశేఖర్ హెల్త్ సూపర్వైజర్ వెంకట నరసమ్మ హెల్త్ అసిస్టెంట్ సుదర్శన్, ఏ ఎన్ ఎం,ఆశాలు కలసి ప్రతి విద్యార్థికి ఆల్బెండజోళ్ మాత్రలు పంపిణీ చేసి తగు జాగ్రత్తలు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాచారం ఆలయానికి సేవ చేసుకునే భాగ్యం కలగడం సంతోషం



**-మేమంతా ఒక్కటే మా నినాదం కాంగ్రెస్ ‌ ౧ కప్పర భాను ప్రకాష్ రావు....**

**గజ్వేల్ ఆగస్టు 11 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**నాచారం దేవస్థానం డైరెక్టర్లు గా కూచవరం సంతోష్ పంతులు, నాయకం శ్రీనివాస్ నాచారంలో ప్రమాణస్వీకారం నిర్వహించిన అనంతరం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో సోమవారం తీగుల్ తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు, మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని, కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుందని గజ్వేల్ నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని మేమంతా ఒక్కటే మా నినాదం కాంగ్రెస్ అని అన్నారు అలాగే నాచారం దేవస్థానం డైరెక్టర్లు కూచవరం సంతోష్ పంతులు, నాయకం శ్రీనివాస్ మాట్లాడుతూ నాచారం ఆలయానికి సేవ చేసుకునే భాగ్యం కలగడం సంతోషంగా ఉందని మాకు అవకాశం రావడానికి సహకరించిన టి పి సి సి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి నాచారం దేవస్థానం అభివృద్ధి కోసం ప్రభుత్వ సహకారంతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా అమలు చేస్తూ ప్రజల ఆదరణ పొందుతుందని,నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు,సన్నబియ్యం పంపిణీ,రైతులకు రుణమాఫీ,రైతు భరోసా,ఉచిత కరెంట్,500 రూపాయలకి గ్యాస్,ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల ఆదరణ ఉందని ప్రతిపక్ష పార్టీలు మాటలకే పరిమితమయ్యారని,కాంగ్రెస్ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జయల వేణు, మెదక్ పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ తాళ్ల నవీన్ గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు రాజలింగం గౌడ్, బుచ్చిరెడ్డి, జానీ గౌడ్, ఇందిరమ్మ కమిటీ డైరెక్టర్ మంగలి యాదగిరి, నాయకులు మహేందర్, రాజు,స్వామి,లింగం, అరికల స్వామి,శ్రీనివాస్,నిమ్మరాజు రవి తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి....



**-వివిధ ప్రాంతాల ప్రజల నుండి 45 అర్జీల స్వీకరణ...**

**-సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు....**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 45 అర్జీలను , జిల్లా కలెక్టర్ , జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లతో కలసి అర్జీలను స్వీకరించారు. ప్రజా వాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. స్టేట్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 30 , జిల్లా పంచాయతీ 4 , జిల్లా గ్రామీణ అభివృద్ధి 2 , సంక్షేమ శాఖ , ఎస్సీ కార్పొరేషన్ , వైద్య , మున్సిపాలిటీ , రోడ్లు భవనాలు మత్య , గ్రౌండ్ వాటర్ , మైనింగ్ , వ్యవసాయ , శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి , జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , హౌసింగ్ పి.డి విజయసింగ్ , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత




**గజ్వేల్ ఆగస్టు 11( మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామకు చెందిన గుడిసె కనకవ్వ కు 37500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూరుగుపల్లి కరుణాకర్ రెడ్డి,ఈ కార్యక్రమప్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్, రాచమల్ల బిక్షపతి, రచమల్ల మల్లయ్య, బండి రాములు, గంగాల రాములు, గుడిసె నర్సింలు, కూరాకుల బాబు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖ ఇంటిని ముట్టడి చేసిన సి ఐ టి యు నాయకులు




**-మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పాత్రకు ఇవ్వద్దంటున్న మధ్యాహ్న భోజన కార్మికులు...**

**హనుమకొండ ఆగస్టు 11(మనవార్త ప్రతినిధి):**వరంగల్, ఖిలా వరంగల్ మండలాలో మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పాత్రకు అప్పగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ రాంనగర్ లోని అటవీ దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ ఇల్లును మధ్యాహ్న భోజన కార్మికులు ముట్టడించారు.మంత్రి బయటికి రావాలని కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు అప్పగించొద్దని సిఐటియు జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.గంటపాటు మంత్రి ఇంటి ముందు ధర్నా చేసిన కార్మికులు మంత్రి ఇంటి లోపలికి వెళ్లడానికి ప్రయత్నించారు.దీంతో పోలీసులకు కార్మికులకు మధ్య పెద్ద ఎత్తున తోపులాట జరిగింది. సుబేదారి సీఐ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ముట్టడి చేస్తున్న సిఐటియు నాయకులను బలవంతంగా ఈడ్చికెళుతూ అరెస్టు చేసి సుబేదారి పోలీస్ స్టేషన్ కు తరలించారు.సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి,జిల్లా కార్యదర్శి అరూరి కుమార్,నాయకులు వాణి, ప్రభాకర్,ఉపేందర్ లతో పాటు కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిఐటియు హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ తీవ్రంగా ఖండించారు.అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు అప్పజెప్పే చర్యలను వెంటనే విరమించుకోవాలని లేదంటే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ఆమె హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బైరవోయిన సరోజినీ యాదవ్, జారతి దేవి, కవిత, స్వర్ణలత, పుష్పలీల, మద్యాహ్న భోజన కార్మికులను పోలీసులు అరెస్ట్హూచేశారు.

# గంజాయి బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలి...



**-జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చాలి...**

**-సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**-సంబంధిత అధికారులందరూ గంజాయిపై ప్రజలలో అవగాహన కల్పించాలి...**

**-సంబంధిత అధికారులకు సూచించిన డీసీపీ ఆంక్షాష్ యాదవ్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యువత విద్యార్థులు ప్రజలు గంజాయి బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం. హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో జిల్లాలో గంజాయి నియంత్రణపై నిర్వహించిన సమావేశంలో డిప్యూటీ పోలీస్ కమిషనర్ అక్షాంక్ష్ యాదవ్ , అడిషనల్ డిసిపి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయిపై ఉక్కుపాదం మోపాలని పోలీస్ , ఎక్సైజ్ , డ్రగ్స్ ఇన్స్పెక్టర్ , వైద్య , విద్యా , అటవీ , ఆర్టీసీ , సంబంధిత అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చాలని అన్నారు. జిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. గంజాయి మీద దృష్టి పెట్టి , యువతను , విద్యార్థులను గంజాయి , ఇతర మత్తు పదార్థాల నుండి కాపాడాలన్నారు. యువత గంజాయి , ఇతర మత్తు పదార్థాలకు బానిస కాకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. యువతకు వాటి వల్ల కలిగే నష్టాలపై వివరించాలని , ఎక్కువగా పాఠశాలలు , కళాశాలలు ఉన్న చోట నష్టాలపై ఎక్కువ ఫోకస్ పెట్టాలన్నారు. గంజాయి చాలా ప్రమాద కరమైనదని భవిష్యత్తును అంధకారంలోకి తీసుకువెళ్తుందనే విషయాలను యువతకు తెలియ జేయాలన్నారు. జిల్లాకు సరిహద్దు రాష్ట్రాల నుండి గంజాయి పదార్థాలు రాకుండా అన్ని చెక్ పోస్ట్ లలో గట్టి నిఘా పెంచి పటిష్ఠ చర్యలు చేపట్టాలని , జిల్లాలో గంజాయి పంట సాగును గుర్తించా లన్నారు. రవాణా , అమ్మకాలపై ప్రత్యేక నిఘా పెట్టి మూలాలతో సహా గంజాయి రవాణా జరగ కుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్సైజ్ అధికారులు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలు , కళాశాలల్లో విద్యార్థిని , విద్యార్థులకు అవసరమైతే భవిష్యత్తును నాశనం చేసే గంజాయిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో , కాలేజీలలో చదివే పిల్లలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు తెలంగాణ సాంస్కృతిక కళాకారుల ద్వారా గంజాయి పై గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డిప్యూటీ పోలీస్ కమిషనర్ అక్షాంక్ష్ యాదవ్ మాట్లడుతూ సంబంధిత అధికారులు అందరూ గంజాయి పై ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. డ్రగ్స్ నియంత్రణలో పోలీస్ శాఖ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ ల వద్ద గట్టి నిఘా ఉంచామని తెలిపారు. జిల్లా లోని పాఠశాలలు , కళాశాలల్లో , గంజాయి , మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై యువతకు అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దేందుకు సమాచారం అందించడంలో ప్రతి ఒక్కరి సహకారం అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపర్నెంట్ విష్ణుమూర్తి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం...



**రామాయంపేట ఆగష్టు 11 (మన వార్త ప్రతినిధి నరేందర్)** ఆగస్టు 11 జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని రామాయంపేట మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలలతో పాటు అంగన్వాడి కేంద్రాలు రెసిడెన్షియల్ పాఠశాలలో 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను డాక్టర్ హరిప్రియ అందజేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి కూడా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని, నులిపురుగులు ఉన్నట్లయితే పిల్లలలో రక్తహీనతతో పాటు ఎప్పుడు అలసటగా ఉంటారని శారీరక మానసికంగా మందకొడిగా ఉంటారని ఆమె తెలిపారు, భోజనం చేసే సమయంలో చేతులను శుభ్రంగా కడుక్కోవాలనీ, పండ్లను కూరగాయలను శుభ్రంగా కడిగిన తర్వాతే తినాలని ఆమె తెలిపారు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బహిరంగ మలవిసర్జన చేయకూడదని పాదరక్షలు ధరించి బయటకు వెళ్లాలని ఆమె సూచించారు, ఎప్పటికీ పరిశుభ్రమైన నీటిని తాగాలని తినే పదార్థాలపై తప్పకుండా మూతలు ఉంచాలని గోర్లను ఎప్పటికప్పుడు తీసివేస్తూ చిన్నవిగా ఉంచుకోవాలని డాక్టర్ హరి ప్రియ తెలిపారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కొండయ్య, హెచ్ ఇ ఓ రామారావు, ఎం.ఎల్.హెచ్.పి సంధ్య, పి హెచ్ ఎన్ రాణి, సూపర్వైజర్ ఉజ్వల ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులుహొపాల్గొన్నారు.


# నాణ్యమైన ఆహారంతో పాటు హాస్టల్ లో మెరుగైన వసతులు ఉండాలి



**-హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి....**

**హసన్ పర్తి ఆగస్టు11(మనవార్త ప్రతినిధి):**హాస్టల్ లో మెరుగైన వసతులు ఉండాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేటలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాలను జిల్లా అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాస్టల్ లో విద్యార్థినుల సంఖ్య ను అక్కడ ఉన్న వసతులు,మధ్యాహ్న, భోజనం మెనూ చార్ట్, కూరగాయలు,తదితర నిత్యావసరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు.వాటిని గురించిన వివరాలను అదనపు కలెక్టర్ ప్రిన్సిపల్ జ్యోత్స్న ను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.బాలికల హాస్టల్ కాబట్టి భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక హాస్టల్ ఉపాధ్యాయునిలు,తదితరులు పాల్గొన్నారు.

# నాచారం దేవస్థానం డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం



**గజ్వేల్ ఆగస్టు 11 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** నాచారం దేవస్థానం డైరెక్టర్లు గా కూచవరం సంతోష్ పంతులు, నాయకం శ్రీనివాస్ నాచారంలో ప్రమాణస్వీకారం నిర్వహించిన అనంతరం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో సోమవారం తీగుల్ తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు, మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని, కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుందని గజ్వేల్ నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని మేమంతా ఒక్కటే మా నినాదం కాంగ్రెస్ అని, అందరం కలిసి కట్టుగా పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు అలాగే నాచారం దేవస్థానం డైరెక్టర్లు కూచవరం సంతోష్ పంతులు, నాయకం శ్రీనివాస్ మాట్లాడుతూ నాచారం ఆలయానికి సేవ చేసుకునే భాగ్యం కలగడం సంతోషంగా ఉందని మాకు అవకాశం రావడానికి సహకరించిన టి పి సి సి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి నాచారం దేవస్థానం అభివృద్ధి కోసం ప్రభుత్వ సహకారంతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని రాబోయే స్తానిక సంస్థల ఎన్నికల్లోకాంగ్రెస్పార

# చలమల కృష్ణారెడ్డికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు...



**-అతను కాంగ్రెస్ పార్టీలో లేరు డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**

చలమల కృష్ణారెడ్డికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు..అతను పార్టీలో లేరు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరానని చెప్పుకుంటున్న విషయాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి అన్నారు. డిసిసి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజీవరెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీలో కొనసాగుతూ చలమల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీకి చేసిన మోసం చాలా పెద్దది.బిజెపి పార్టీలో ఉండి మొన్నటి సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డిని ఓడించాలని చాలా ప్రయత్నాలు చేశాడు. కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం చేయాలని ప్రయత్నించాడు. కాంగ్రెస్ పార్టీని ఎట్టి పరిస్థితులలో అధికారంలోకి రాకుండా చూడాలని ప్రయత్నించిన వ్యక్తి చలమల కృష్ణారెడ్డి. కోమటిరెడ్డి వెంకటరెడ్డిని , ఉత్తమ్ కుమార్ రెడ్డిని , జానా రెడ్డిని ఇప్పటి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని ఇష్టమైన బూతులు తిట్టాడు. సంపాదించిన సొమ్మును దాచుకోవడానికి నల్ల దందాలను కాపాడుకోవడానికి ఆయన కాంగ్రెస్ పార్టీలోకి రావాలని చూస్తున్నాడు. ఎట్టి పరిస్థితుల్లో ఆయనను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోము. ఆయన కాంగ్రెస్ పార్టీలోకి రావడం వల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టమే తప్ప ఉపయోగం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎట్టి పరిస్థితుల్లో చేర్చుకోలేమని తేల్చి చెప్పిన డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి అన్నారు.

# విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందుల పంపిణీ



**గంభీరావుపేట.. ఆగస్టు 11 మన వార్త ప్రతినిధి..**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విభాగము, జంతు శాస్త్ర విభాగము, మరియు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో నిర్వహించారు. 19 సంవత్సరాల వయసుగల విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు అందజేశారు. ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడానికి మందులు అత్యంత ఆవశ్యకమైన వని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఈ సందర్భంగా తెలిపారు. 160 మంది విద్యార్థులకు నులిపురుగుల( ఆల్బెండజోల్) మాత్రలు అందజేశారు. ఈ మాత్రలను వేసుకున్నట్లయితే జీర్ణ వ్యవస్థలో ఉండే నులిపురుగులను క్రమంగా తీసివేసి ఆరోగ్యమైన జీర్ణవ్యవస్థను ఉంచి మంచి ఆరోగ్యంగా ఉంచడానికి ఉపయోగపడతాయని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. ఎం.ప్రభాకర్ ఎన్ఎస్ఎస్పిఓ పాక ధర్మపుర కోఆర్డినేటర్ డాక్టర్. వై ఆంజనేయులు, డబ్ల్యూ సి కోఆర్డినేటర్ వి. వాణి. డాక్టర్ ఆదివిష్ణు డాక్టర్. కె. వి. బిక్షమయ్య, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఏఎన్ఎం విజయ,ఆశా వర్కర్లు జ్యోతి, రాణి,సుజాత మనోహర్, శ్రీనివాస్, మహేష్,జగన్నాథం, శైలజ,దీపిక,రమ్య తదితర అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# నిలిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు...



**చేగుంట ఆగష్టు 11(మన వార్త ప్రతినిధి నరేందర్)**

అపరిశుభ్రమైన పదార్థాలు కడుపులోకి వెళ్ళినప్పుడు నులిపురుగులు కడుపులో ఏర్పడతాయని దీని ద్వారా కడుపునొప్పి వాంతులతో పాటు రక్తహీనత ఏర్పడుతుందని మండల విద్యాధికారి నీరజ తెలిపారు, జాతీయ నులి పురుగుల దినోత్సవం పురస్కరించుకొని చేగుంట మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల 19 సంవత్సరాల పిల్లలందరికీ డాక్టర్ అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ టాబ్లెట్లను అందజేశారు, మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఏఎన్ఎం అనురాధ ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు అందజేశారు,ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ అనిల్ రెడ్డి మండల విద్యాధికారి నీరజ మాట్లాడుతూ 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ కూడా తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చేతులు శుభ్రంగా కడిగిన తర్వాతే భోజనం చేయాలని వారు తెలిపారు, కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే రక్తహీనతతో పాటు బాగా నీరసంగా ఉ ంటారని మనిషి ఎదుగుదల మందగిస్తుందని చదువుపై దృష్టి పెట్టలేక పోతారని వారు తెలిపారు, ఆల్బెండజోల్ మాత్రలు ఈరోజు వేసుకోలేని వారు ఉంటే ఈ నెల 18వ తేదీన అందరికీ అందించడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీరజ, మండల వైద్యాధికారి డాక్టర్ అనిల్ రెడ్డి, సిహెచ్ఓ లు సంపతి, అనిసుద్దిన్, డాక్టర్ మనోహర్, సూపర్వైజర్ పద్మ, ఏఎన్ఎం అనురాధ ఆశా వర్కర్లు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు నిరుపేద కుటుంబాలకు సంజీవని లాంటిది



**-ఎమ్మెల్యే నాగరాజు...**

**హసన్ పర్తి ఆగష్టు11(మనవార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా హసన్ పర్తి మండల, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1,2,55,56,65,66 డివిజన్ల, గ్రామాల పరిధిలోని లబ్ధిదారులకు నేడు హసన్ పర్తి కేడిఆర్ ఫంక్షన్ హాల్ నందు కొత్త రేషన్ కార్డులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత కేఆర్ నాగరాజు పంపిణి చేశారు.తొలుత నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు రేషన్ కార్డ్ డీలర్లు,ఎమ్మెల్యే నాగరాజు కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.అనంతరం మట్టెడ సునీత ఎమ్మెల్యే నాగరాజు కి రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ బిజెపి నుంచి ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సీతానగరం గ్రామ టిఆర్ఎస్, బిజెపి నాయకులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం అట్టడుగు వర్గాలకు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే నాగరాజు చెప్పారు. గతంలో ప్రవేశ పెట్టిన పథకాలు ఆరోగ్య శ్రీ,104,108, రేషన్ కార్డుల పంపిణీ,ఇందిరమ్మ ఇళ్లు వంటివి పేదలకు బాసటగా నిలిచాయని నేడు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం,కొత్త రేషన్ కార్డుల మంజూరు,రుణమాఫీ వంటి పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో రాని ఆలోచన విధానం ఈ రోజు సన్నబియ్యం పథకం ద్వారా ప్రతి ఇంటికి సన్నబియ్యం సరఫరా అవుతుందని చెప్పారు.ప్రభుత్వం పై ఉన్న భారాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయం చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నదని అన్నారు.ఆరు గ్యారెంటీలను దశల వారీగా అమలు చేస్తున్న కూడా ప్రతిపక్ష పార్టీ నేతలు అభివృద్ధి జరగటం లేదనడం సిగ్గుచేటు అని మండిపడ్డారు.పదేళ్లలో ఒక్కరికి రేషన్ కార్డివ్వని అసమర్థులు నేడు ప్రజా ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులను అర్హులకు అందజేస్తుంటే జీర్ణించుకోలేక విమర్శిస్తున్నారని అన్నారు.శవాల మీద పేలాలు పెట్టి రాజకీయం చేస్తున్న పార్టీలకు మా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చెంపపెట్టులా ఉంటాయని దుయ్యబట్టారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు సంపాదించిన భూమిని కేటాయించినట్లు గుర్తు చేశారు.మీ హయాంలో పథకం అమలు జరగాలంటే కార్యకర్తలు, ఎమ్మెల్యే బంధువులకు తప్ప మరొకరికి ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు.ప్రజలు నమ్మకంతో మాకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా అభివృద్ధి చేస్తున్నామని రానున్న రోజుల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం,క్రీడా పాఠశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని అన్నారు. చిత్తశుద్ధితో పని చేయాలని నిత్యం ప్రజల తరపున పోరాటం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల సహాయ సహకారాలు ఉంటే మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హాసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్,గ్రామ పార్టీ అధ్యక్షులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ ఎన్నికల హామీలు నెరవేర్చాలి..




**-నిరసన ర్యాలిలో మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్....**

**శంకరపట్నం:ఆగస్టు12(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండలంలో పేరుకు పోయిన పలు సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చొరవ చూపాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనీల్ డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలలో గత కొన్ని రోజులుగా పేరుకుపోయిన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ శంకరపట్నం బీజేపీ మండల శాఖ ఆద్వర్యంలో నిరసన ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి,జిల్లా అధికారిక ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి లు మాట్లాడుతూ,, మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి కరీంపేట వరకు రోడ్డు వెడల్పు వెంటనే చేపట్టాలని, కన్నాపూర్,రాజాపూర్, కాచాపూర్ మరియు గద్దపాక గ్రామాల మీదుగా ఉన్న బీటి రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని,ఎమ్మెల్యే ఎన్నికల హామీలలో భాగంగా సంవత్సరంలోపే నిర్మాణం చేపడతానన్న కన్నాపూర్ నుండి అర్కండ్ల వెళ్లే వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలని అన్నారు.కేశవపట్నం వయా పాపయపల్లి నుండి ఎగ్లాస్ పూర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని,ముత్తారం నుండి ఎరడపల్లి వరకు బీటి రోడ్డు నిర్మాణం లింగాపూర్ నుండి పోతిరెడ్డిపేట వరకు బీటి రోడ్డు నిర్మాణం అలాగే అసంపూర్తిగా నిర్మించిన అరుంధతి కళ్యాణమండపాన్ని రాష్ట్రప్రభుత్వం వెంటనే పూర్తిచేయాలని,గుడాటిపల్లి నుండి మెట్పల్లి వరకు బీటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అలాగే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, క్లోరినేషన్,మరియు దోమల నివారణకు దోమల మందు స్ప్రే చేయించాలని డీమాండ్ చెశారు.ఇట్టి సమస్యల పరిష్కారానికిమానకొండూరు శాసనసభ్యులు వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేయించి పనులు పూర్తి చేయించాల్సిందిగా డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆయా గ్రామాల ప్రజలతో అతి త్వరలో మండల స్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, నాయకులు దొంగల రాములు, జంగ జైపాల్,దాసారపు నరేందర్,రాసమల్ల శ్రీనివాస్, కనకం సాగర్,బిజిలి సారయ్య, పడాల వెంకటలక్ష్మి,ఇంద్రసేనారెడ్డి,గౌరవేని శ్రీనివాస్,చెర్ల శ్రీనివాస్,అంతం రాజిరెడ్డి,ఐలయ్య,సుదగోని శ్రీనివాస్,పెసరి వీరార్జున్, నిమ్మశెట్టి సంపత్,దాసరి సంపత్,కాంతాల రాజిరెడ్డి, బొజ్జ సాయి,నూనె కొండల్ రెడ్డి,బోడ తిరుపతి రెడ్డి, చుక్కల శ్రీకాంత్,పోతునూరి రాజు,తుమ్మ రాజు,గూళ్ళ రాజు,నరసయ్య,రాజేందర్, అరవింద్,శ్రీకాంత్,తోట అనిల్,నర్సయ్య,రవి,రాజు, సతీష్,సాగర్,శ్రీకాంత్,బిట్టు, సందీప్,తిరుపతి లతో పాటు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు,నాయకులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**-రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి...**

**-రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క..**

**ములుగు ఆగస్టు 11 మనవార్త**

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనీ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కసంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క జనరల్ హాస్పిటల్ వార్డులను, చికిత్స పొందుతున్న రోగులను, వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకన్నారు.ఈ సందర్భంగా ఇటీవల క్యాన్సర్ ఆపరేషన్ అయిన వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ,జనరల్ హాస్పిటల్ సూపరిన్ డెంట్ వి. రాజేంద్ర శేఖర్ డాక్టర్లను, హాస్పటల్ సిబ్బందిని అభినందించారు.జనరల్ విభాగంలో ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించడానికి బిల్డింగ్ పై అంతస్తు నిర్మాణం చేపడతామని,ములుగు జిల్లాలో అన్ని రకాల ఆపరేషన్లు జనరల్ హాస్పిటల్ లోనే జరిపించడానికి అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు.మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జనరల్ హాస్పిటల్ సూపరిన్ డెంట్ వి చంద్రశేఖర్, అసిస్టెంట్ డైరెక్టర్ గఫర్, ఆర్ఎంఓ సంపత్ హాస్పటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## జిల్లా ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి...



**–రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలి....**
**–జిల్లా ప్రజలకు భరోసాను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం....**
**–జిల్లా ఆస్పత్రిలో జరుగుతున్న పనులపై ఎమ్మెల్యే ఆరా...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం రోజు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆసుపత్రి సూపరింటెండెంట్ పాండు నాయక్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రితో పాటు మెడికల్ కాలేజీ గా అభివృద్ధి చెందుతుందని , అధికారులు ఎలాంటి అలసత్వం వహించకుండా ఇప్పటికప్పుడు చూడాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు. పనులలో నాణ్యత లోపం ఉంటే సహించేది లేదని అధికారులు తనిఖీ చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత డాక్టర్లపై ఉందని తెలిపారు. ప్రైవేట్ వ్యక్తులు జిల్లా ఆసుపత్రి ముందు ఉన్న ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించడానికి తీసుకెళుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని తెలిపారు. రోగులను ప్రైవేట్ ఆసుపత్రికి తరలించే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు. ముందు తరాలకు ఉపయోగపడే విధంగా జిల్లా ఆసుపత్రి ఉండాలన్నారు. జిల్లా ఆసుపత్రిలో ప్రధానమైన సమస్యను వెంటనే పరిష్కరించాలని , రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందే విధంగా వైద్యులు చర్యలు తీసు కోవాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే వారికి భరోసాని కల్పించడం వైద్యుల పని. ప్రైవేటు ఆసుపత్రులను ప్రోత్సహిస్తే సహించేది లేదు. ప్రైవేటు ఆసుపత్రిలోకి వెళ్లి డబ్బులన్ని ఖర్చుపెట్టిన తరువాత అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్ళమని ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు చెబుతారు. జిల్లా ప్రజలకు భరోసాను కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని , జిల్లా ఆస్పత్రిలో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే దగ్గరుండి పరిశీలించారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్ర ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య పరికారాలు ఉన్నాయి. ముఖ్యమైన కొన్ని పరికరాలను త్వరలోనే జిల్లా కేంద్ర ఆసుపత్రికి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఈ ఆసుపత్రికి వచ్చిన రోగులను హైదరాబాద్ లేదా ప్రైవేట్ ఆసుపత్రికి తరలించేవారు. . కానీ ఇప్పుడు అన్ని రకాల వైద్య సేవలు ఇక్కడే అందించడం జరుగుతుంది. సాధారణ ప్రసవాలకు వైద్యులు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 108 ను ఆకస్మిక తనిఖీ చేసిన ప్రోగ్రాం మేనేజర్



**శంకరపట్నం:ఆగస్టు12(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నూతనంగా వచ్చిన 108 ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ కేశపట్నం 108 ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్ లో ఉన్న వైద్య పరికరాలు వాటి పనితీరు మరియు ఔషధాలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,, అంకితభావంతో పని చేసే ప్రతి ఉద్యోగికి గుర్తింపు ఉంటుందని అన్నారు. ఆపదలో ఉన్న క్షతగాత్రులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. కేశవపట్నం108 అంబులెన్స్ సిబ్బంది పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి మరియు పైలట్ ఖాజా ఖలీల్ ఉల్లా పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక టిప్పర్ లను ఆపిన లింగసానిపల్లి గ్రామస్తులు...



**ఆగస్టు 11 (మన వార్త ప్రతినిధి )**కల్వకుర్తి మండలం లింగసానిపల్లిలో రాజకీయ నాయకులకు అధికారులకు బుద్ధి చెబుతూ అక్రమంగా నడుస్తున్న 15 అక్రమ ఇసుక టిప్పర్ లను ఆపిన లింగసానిపల్లి గ్రామ గ్రామస్తులు. 15 ఇసుక టిప్పర్లను ఆపి పోలీసులకు,తహసీల్దార్ కు సమాచారం ఇచ్చిన మూడు నుండి నాలుగు గంటలు అవుతున్న అటువైపు ఏ అధికారి రాలేదని విలేకరులు వచ్చి ఫోన్ చేస్తే సోషల్ మీడియాలోవీడియోలు పెడితే అప్పుడు అధికారులు వచ్చారని 3 నుండి నాలుగు గంటలైనా అంతవరకు ఏ ఒక్క అధికారి కూడా రాలేదని గ్రామ యువకులు ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు. ఇంకా వంగూరు మండల అధికారుల విషయానికొస్తే పక్కనే పోల్కంపల్లి జాజాల మధ్య 100 టిప్పర్లతో అక్రమ ఇసుక రవాణా జరుగుతుంటే వంగూరు అధికారులకు సమాచారం ఇచ్చిన నిమ్మకు నీరెత్తినట్టు వివరిస్తున్నారని వారి నిర్లక్ష్యం వాళ్ళ చేతగానితనానికి దుందుభి వాగునుంచి వందల అక్రమ ఇసుక టిప్పర్లు విచ్చలవిడిగా నడుస్తున్నాయని టిప్పర్లలో ఇసుకను తరలిస్తున్నా చూసి చూడనట్లు ఆదికారులు వ్యవహరిస్తున్నారని, ఇసుక మాఫియా అధికారులకు మామూళుముట్టజెప్పి అడ్డగోలుగా ఇసుకను తరలిస్తున్నారని, పర్మిషన్ ఉంటే రాత్రి పూట ఇసుకను ఎందుకు తరలిస్తారని,ఒకటి రెండు లారీలకు ఒక్క పర్మిషన్ తీసుకొని 100 లారీలు అక్రమ ఇసుక రికార్డ్ స్థాయిలో నడుస్తుందని లింగసానిపల్లి గ్రామస్తులు మీడియా మిత్రులకుతెలియజేస్తున్నారు. రాఖీ పౌర్ణమి. అలాగే మరుసటి దినం ఆదివారం సెలవు దినాల్లో మరీ ఎక్కువ టిప్పర్లతో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని, నిన్న ఇవాళ వరుసగా రెండు రోజులు సెలవులు రావడంతో టిప్పర్ లు వరుసపెట్టి ఇసుకను తరలిస్తుంటే గ్రామ ప్రజలు అందరూ కలిసి టిప్పర్ లను ఆపి పోలీసులకు,తహసీల్దార్ కు ఫోన్ చేసి మూడు నుండి నాలుగు గంటలకు పైగా అయినా స్పందించడం లేదని వాపోతున్నారు. విచ్చల విడిగా టిప్పర్ లు నడుస్తుండడం వల్ల రోడ్లు అధ్వాన్నంగాతయారైయ్యాయని,రాత్రిళ్ళు రోడ్డుపైకి రావాలంటే భయ మేస్తుందని అందుకే ఈరోజు అధికారులు స్పందించక పోవడంతో మీడియాకు సమాచారం ఇచ్చామని మీడియా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఈ అక్రమ ఇసుక రవాణాను ఆపే విధంగాచూడాలని లింగసానిపల్లి ప్రజలు కోరారు.

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమం



**–ప్రజావాణికి 175 అర్జీలు....**

**హనుమకొండ ఆగస్టు 11(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 175 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్,డాక్టర్ కే నారాయణ,సిపిఓ సత్యనారాయణరెడ్డి,ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పదవతరగతి టాపర్స్ కు రూ.5116 మరియు సర్టిఫికెట్ అందజేత...




**శంకరపట్నం:ఆగస్టు12(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన నరహరి చిన్న వెంకటరెడ్డి జ్ఞాపకార్థం వారి అల్లుళ్ళు మాదాడి మనోహరరెడ్డి, కొమ్మర చంద్రశేఖర్ రెడ్డిలు ప్రతీ సంవత్సరం మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో టాపర్స్ వస్తున్న విద్యార్థులకు ఈ సంవత్సరం ఇద్దరికీ,సర్టిఫికెట్స్ తో పాటు రూ. 5,116/- నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంకణాల నీరజకు అందచేశారు. ఇట్టి నగదును ఆగస్టు 15 రోజూ ఇద్దరు విద్యార్థులకు అందచేయాలనీ వారు కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మనోహర్ రెడ్డిని శాలువాతో ప్రధానోపాధ్యాయులు ఘనంగా సత్కరించి కృత్షతలు తెలియచేసారు. పాఠశాల అభివృద్ధిలో గ్రామస్తులు,దాతలు, ప్రజాప్రతినితులు అందచేస్తున్న సహకారం వెల కట్ట లేనిదంటూ కొనియాడారు. అందరి సహకారంతో పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లుగా తెలిపారు. దాతలకు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేక కృత్షతలు తెలిపారు.

## అల్వాల్ సూర్యనగర్‌లో అద్దె వివాదం హింసాత్మకంగా మారింది రౌడీల దాడితో కలకలం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 11 మన వార్త ప్రతినిధి అంతోని :** అల్వాల్ సూర్యనగర్‌లో అద్దె వివాదం హింసాత్మకరూపం దాల్చి, ఒక కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఘటన వెలుగులోకి వచ్చింది. అద్దె బకాయిల పేరుతో ఇంటి యజమాని పంపిన రౌడీలు అద్దెకు ఉంటున్న మహిళ, ఆమె కుమార్తె, కుమారుడిపై దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధితుల వాంగ్మూలం ప్రకారం, నలుగురు రౌడీలు కారులో వచ్చి, మద్యం మత్తులో ఉన్న స్థితిలో, వారి కుమారుడిని బంగ్లా పై అంతస్తు నుంచి కిందికి తీసుకెళ్లి తీవ్రంగా కొట్టారని తెలిపారు. మహిళను, ఆమె కుమార్తెను గదిలో బంధించి, కుమారుడిపై విచక్షణా రహితంగా దాడి చేశారని బాధితులు చెప్పారు. ఈ ఘటనపై బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ, అక్కడ పోలీసులు యజమాని పక్షం పట్టి, తమ వాంగ్మూలం బదులు వీడియో తీశారని వారు ఆరోపించారు. ఈ ఘటనపై బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అద్దె వివాదం పేరుతో ఇలాంటి హింసాత్మక చర్యలు సమాజంలో అసహ్యకరమని వారు వ్యాఖ్యానించారు.

## సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**–పాల్గొన్న నీటిపారుదల శాఖ అధికారులు.....**

**వేములవాడ , ఆగస్టు 11 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల ప్రగతిని సమీక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హైదరాబాద్‌లో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, పలు ఏజెన్సీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ కలికోట నుండి కుడి ఎడమ కాల్వల నిర్మాణ పనులు, మల్కాపేట రిజర్వాయర్ ఎడమ కాలువ కోసం భూ సేకరణ, వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి ప్రోజెక్టు పనులు, కోనరావుపేట మండల పరిధిలోని లచ్చాపేట తండా రిజర్వాయర్ కాలువ పనులు, చందుర్తి మండల పరిధిలోని ఆశిరెడ్డిపల్లి కొచ్చేరువు, సనుగుల ఎర్ర చెరువు పటేల్ చెరువులోకి నిటితో నింపే ఏర్పాట్లు తదితరాంశాలపై చర్చించారు. ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని, రైతులకు సాగునీరు సకాలంలో అందించేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు. ప్రాజెక్టుల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షిస్తూ, ఎలాంటి ఆలస్యం లేకుండా నాణ్యతతో పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల అమలులో పారదర్శకత పాటించడంతోపాటు, వ్యవసాయ ఉత్పాదకత పెరగడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ సందర్భంగా అధికారుల నుండి ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో సీఈ సుధాకర్ రెడ్డి, ఈఈ సంతు ప్రకాష్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్..



**కుత్బుల్లాపూర్, ఆగష్టు 11(మన వార్త ప్రతినిధి రాజు)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అవుటి శరణప్ప,ఎంఏ వాజీద్, గోగ్గుల పార్వతి,కొండవీటి వెంకటేశ్వర్ రావు, పింకి వనం గార్లు గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి ఈరోజు తన నివాసం వద్ద 2 లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు.. అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత భరోసాగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందుకునే ప్రతి లబ్దిదారుని చిరరునవ్వుతో చిరకాల జ్ఞానుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## యూరియా కోసం రైతుల రోడ్డుపై నిరసన..



**వీణవంక,ఆగస్టు 11( మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్ వీణవంక మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ)లో యూరియా సరిపడా ఇవ్వకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కరీంనగర్‌జమ్మికుంట ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసనకు దిగారు. రైతులు మాట్లాడుతూ,యూరియా కొరత లేదంటూ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోంది. వాస్తవానికి మాకు అవసరమైనంత ఎరువు అందించడం లేదు అని ఆరోపించారు. వెంటనే సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

## సైబర్ మోసాలపై అవగాహన కల్పించిన చందుర్తి ఎస్ఐ రమేష్



**చందుర్తి మండలం, (మన వార్త ప్రతినిధి) ఆగష్టు 11**
డిజిటల్ యుగంలో సైబర్ నేరాల భూతం భయపడే స్థాయిలో విస్తరిస్తోందని, యువత ప్రత్యేకించి విద్యార్థులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉందని చందుర్తి ఎస్ఐ రమేష్ అన్నారు. సోమవారం మండలంలోనీ సనుగుల గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. “మీ మొబైల్ నంబర్ న్యాయస్థానం నుంచి అరెస్ట్ వారెంట్‌కు సంబంధించినది” అనే పేరుతో వచ్చే కాల్స్ పూర్తిగా నకిలీవేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇలా నీళ్లు తాగితే సమస్యలు తప్పవు..!



వేసవి కాలంలో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే సమృద్ధిగా నీరు తాగాలి. ఒక్క వేసవి కాలం మాత్రమే కాదు ఏ సీజన్లో అయినా అందంగా ఆరోగ్యంగా ఉండాలంటే ఖచ్చితంగా నీరు తాగాల్సిందే.ఒక మనిషి అన్నం తినకుండా అయినా బ్రతక గలడేమో కానీ నీరు తాగకుండా మాత్రం ఎక్కువ కాలం బ్రతకలేరు.కాబట్టి ఖచ్చితంగా ప్రతి రోజూ నీళ్లు తాగాలి.ప్రతి రోజూ తాగాల్సినంత నీరు తాగకపోతే శరీరం ఖచ్చితంగా డీహైడ్రేట్ అవుతుందని డాక్టర్లు, డైటీషియన్, బ్యూటీషియన్ సలహాలు ఇస్తూనే ఉంటారు.జుట్టు, చర్మంతోపాటు అన్ని శరీర అవయవాలు సక్రమంగా పనిచేయడానికి నీరు ఖచ్చితంగా చాలా బాగా ఉపయోగపడుతుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.అయితే నీరు ఎలా త్రాగితే మరింత ప్రయోజనం పొందుతారు? అసలు నీటిని తాగడానికి సరైన మార్గం ఏమిటి? ప్రతి రోజూ ఎంత మొత్తంలో నీరు తీసుకోవాలి? వంటి విషయాలపై చాలా మందికి కూడా సరైన అవగాహన అనేది ఉండదు.అయితే సంపూర్ణ ఆరోగ్యం కోసం నీరు ఎలా తాగాలో ఇప్పుడు మనం పూర్తిగా తెలుసుకుందాం. తిన్న తర్వాత వెంటనే నీళ్లు తాగుతారు. కానీ ఒక నిర్ణీత సమయం తర్వాత మాత్రమే నీరు త్రాగాలి. ముఖ్యంగా తిన్న వెంటనే నీళ్లు తాగకపోవడమే ఆరోగ్యానికి మంచిది.ముఖ్యంగా వేసవి కాలంలో చాలా మందికి చల్లటి నీరు తాగడం అలవాటు. చాలా మంది నేరుగా రిఫ్రిజిరేటర్ నుంచి నీటిని తాగుతుంటారు. ఈ పద్ధతి కూడా సరైనది కాదు. అత్యంత చల్లగా ఉంటే నీటిని ఒకేసారి మాత్రం అస్సలు తాగకూడదు.అలాగే ఖాళీ కడుపుతో కూడా ఒకేసారి ఎక్కువ నీరు తాగితే వాంతులు అవుతాయి. అలాగే భోజనానికి ముందు లేదా తర్వాత వెంటనే నీరు త్రాగవద్దు. భోజనానికి కొద్దిసేపటి ముందు నీరు త్రాగాలి.ఎల్లప్పుడూ కూడా పడుకుని మాత్రం నీరు త్రాగకూడదు.

## విదేశీ అక్రమ వలసదారుల తొలగింపుపై
# ఇసి వాదన అర్ధరహితం

మొదటి పేజీ తరువాత...

ప్రస్తుతం అమలులో ఉన్న చట్టపరమైన నిబంధనలు సరిపోతాయని ఆ సందర్భంలో ఎన్నికల కమిషన్ తెలియజేసింది. సిబ్బంది, ప్రజా సమస్యలు, చట్టం – న్యాయంపై ఏర్పడిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ 2023 ఆగస్ట 4న తన నివేదికలో ఓ సిఫార్సు చేసింది. భారత పౌరులు కానివారు తమ ఆధార్‌ను ఓటర్ ఐడితో అనుసంధానం చేయకుండా చూడడానికి ఎన్నికల కమిషన్ ఒక చట్టబద్ధమైన యంత్రాంగంతో ముందుకు రావాలని సూచించింది. ఆధార్ కార్డులు కలిగి ఉన్నప్పటికీ దేశ పౌరులు కాని వారిని ఓటర్ల జాబితాలో చేర్చకుండా ఉండడానికి కేంద్ర ఎన్నికల సంఘం చట్టబద్ధమైన నిబంధనను కానీ లేదా ప్రత్యామ్నాయ యంత్రాంగాన్ని కానీ రూపొందించాలని సూచించింది. తన నివేదికపై న్యాయ మంత్రిత్వ శాఖ, కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న చర్యలను వివరిస్తూ బిజెపి ఎంపీ బ్రిజ్ లాల్ నేతృత్వంలోని స్టాండింగ్ కమిటీ శుక్రవారం నాడు పార్లమెంటుకు నివేదిక అందజేసింది. ఆధార్ కార్డు ఉన్నప్పటికీ దేశ పౌరుడు కాని వ్యక్తిని ఓటరుగా నమోదు చేసేందుకు అనుమతించబోమని ఎన్నికల కమిషన్ గత ఏడాది జనవరి 17న కమిటీకి పంపిన సమాధానంలో స్పష్టం చేసింది. ఇసి సమాధానంపై సంతృప్తి వ్యక్తం చేసిన కమిటీ ఆ తర్వాత ఎలాంటి సిఫార్సులు చేయలేదు. మరి అలాంటప్పుడు దేశ పౌరులు కాని వారిని ఓటర్ల జాబితాల నుంచి తొలగించేందుకు సర్‌ను చేపట్టామని ఇసి చేస్తున్న వాదన అర్ధరహితమని స్పష్టమవుతోంది. ఎన్నికలలో పోటీ చేసేందుకు కావాల్సిన వయసు (21 సంవత్సరాలు)ను తగ్గించాలంటూ కమిటీ చేసిన సిఫార్సును ప్రభుత్వం అంగీకరించలేదు. తప్పుడు అఫిడవిట్ దాఖలు చేసే అభ్యర్థులకు విధించే శిక్షను పెంచాలన్న సూచనను ప్రభుత్వం పరిశీలిస్తోంది.

# హైదరాబాద్‌పై వరుణుడి పంజా

మొదటి పేజీ తరువాత...




హైదరాబాద్ నగరంలో మళ్లీ వర్షం కురుస్తోంది. మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, లింగంపల్లి, చందానగర్, మియాపూర్, ఎర్రగడ్డ, సనత్‌నగర్, ఎస్‌ఆర్‌నగర్, అమీర్‌పేట, పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, యూసఫ్‌గూడ, బోరబండ, కూకట్‌పల్లి, హైదర్‌నగర్, ప్రగతినగర్, బాచుపల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, వివేకానందనగర్, ఆల్విన్‌కాలనీ, కుత్బుల్లాపూర్, దుండిగల్, గండిమైసమ్మ, మల్లంపేట, కొంపల్లి, సుచిత్ర, జీడిమెట్ల, జగద్గిరిగుట్ట, బాలానగర్ వంటి ప్రాంతాల్లో వర్షం పడుతోంది. సికింద్రాబాద్ పరిధిలోని బోయిన్‌పల్లి, తిరుమలగిరి, అల్వాల్, బొల్లారం, ప్యాట్నీ, పారడైస్, బేగంపేట, మారేడ్‌పల్లి, చిలకలగూడలో వర్షం ప్రాంతాల్లో వర్షం కురిసింది. అన్ని ప్రధాన కూడళ్లలో వర్షపునీరు రోడ్లపై నిలవకుండా ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్‌ఎంసీ సిబ్బంది, హైడ్రా సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. అయితే కాసేపట్లోనే భారీవర్షం కురుస్తుండటంతో రోడ్లపై భారీగా వర్షపు నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ బస్సులు నెమ్మదిగా నడవడంతో చాలా మంది మెట్రో రైలును ఆశ్రయిస్తున్నారు. ఫలితంగా అన్ని మెట్రో స్టేషన్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. ఈసీ, మూసీ వాగులు పెద్ద ఎత్తున పారుతుండడంతో గండిపేట్, హిమాయత్ సాగర్ జలాశయాలలోకి పెద్ద ఎత్తున నీరు చేరుతుంది. చేవెళ్ల మండలం పరిధిలోని దేవరంపల్లి ఈసీ వాగు, ధర్మసాగర్ దేవుని ఎర్రవల్లి వాగు పొంగిపొర్లుతుండటంతో రోడ్డుపై నీరు చేరింది. దీంతో వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతోంది.

## బొంబాయి రవ్వతో ఇన్ని ప్రయోజనాలా..!



ప్రస్తుతం ఆరోగ్యం పెద్ద సవాలుగా మారుతుంది. మారుతున్న జీవన శైలి, వాతావరణం, ఆహార అలవాట్ల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే సమస్యలు ఎదుర్కోవాల్సిందే.రసాయనాలతో కూడిన ఆహారాల వల్ల ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ముఖ్యంగా ఎక్కువ ఫ్రై చేసిన ఆహారం, మాసాలు తినడం వల్ల సమస్యలు వస్తున్నాయి. కానీ ఒకసారి మీరు మీ ఆహారంలో మంచి డైట్ ను పాటిస్తే కచ్చితంగా ఆస్పత్రి వెళ్లాల్సిన అవసరం రాదు అంటున్నారు నిపుణులు. వంటింట్లో చాలా మంది రవ్వను ఉపయోగిస్తుంటారు. అందులో ముఖ్యంగా బొంబాయి రవ్వ ఉంటుంది. మరి ఈ బొంబాయి రవ్వలో ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో తెలిస్తే కచ్చితంగా మీ డైట్ లో భాగం చేసుకుంటారు. మరి ఓసారి తెలుసుకుందామా? బొంబాయి రవ్వలో కాల్షియం, విటమిన్స్, ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల మీకు మరింత మేలు చేస్తాయి. అరబొనాక్సినిన్ అనే శక్తివంతమైన ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మీ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. అందుకే బొంబాయి రవ్వాను మీ డైట్ లో భాగం చేసుకోండి.అరబొనాక్సినేట్లు కొలెస్ట్రాల్ ను కంట్రోల్ లో ఉంచుతుంది. ఇక షుగర్ లెవల్స్ ను కంట్రోల్ చేస్తుంది కాబట్టి బొంబాయి రవ్వ షుగర్ పేషెంట్లకు చాలా మంచిది. ఇందులోని మెగ్నీషియం, టొకొఫెరోల్, ఫెనాన్స్ రక్తపోటును నియంత్రిస్తుంది. దీని వల్ల గుండె సమస్యలు వచ్చే ఆస్కారం తక్కువగా ఉంటుంది. ఇక ఇందులోని ఫైబర్ జీర్ణక్రియ సమస్యలను నయం చేస్తుంది. దీని వల్ల మలబద్ధకం సమస్య కూడా దూరం అవుతుంది. ఇందులో ఉండే ఫాస్పరస్ ఎముకలను బలంగా ఉంచుతుంది. ఫాస్పరస్ వల్ల మీ దంతాల ఆరోగ్యం కూడా పదిలంగా ఉంటుంది. మరి కేవలం ఉక్మా అని తీసి పారేస్తున్నారా? ఒక్కసారి బొంబాయి రవ్వను తింటే మీకు వచ్చే ఎన్నో సమస్యలకు మీరు చెక్ పెట్టవచ్చు. ఇలాంటి రవ్వను ఛీ, ఉక్మా అంటూ పక్కన పెడుతుంటారు. ఉక్మా లేదా మరే ఇతర పదార్థాలు అయినా చేసుకొని తినండి. మీ ఆరోగ్యాన్ని తక్కువ ధరతోనే సేఫ్ గా ఉంచుకోండి.

# పచ్చకామెర్లు రాకుండా.. నివారించే ఆహారాలు...



మానవుని శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాలలో కాలేయం కూడా ఒకటి.. ఇది మన రక్తంలో ఉండేటువంటి వ్యర్థపదార్థాలను ఆహారాన్ని సైతం జీర్ణం చేయడంలో కీలకమైన పాత్ర పోషిస్తుంది.కాలేయం సరిగ్గా పని చేయకపోతే పలు రకాల అనారోగ్య సమస్యలు కూడా వస్తాయి. అలాంటి వాటిలో కామెర్లు కూడా ఒకటి.. ఇది రక్త ప్రవాహంలో కలిసిపోయి బిల్రు బీన్ కొవ్వులో కరిగిపోతుందట.. అందువల్లే చర్మం, కళ్ళు, చిగుళ్ళు కూడా పసుపు రంగులోకి మారుతాయని నిపుణులు సైతం తెలియజేస్తున్నారు. అయితే కామెర్ల వ్యాధి వచ్చిన వారికి జీర్ణక్రియ మెరుగుపరిచే ఆహార పదార్థాలను ఇప్పుడు ఒకసారి మనం చూద్దాం. బ్రౌన్ రైస్ ,గోధుమలు వంటి తృణధాన్యాలు తీసుకోవడం వల్ల ఇందులో ఫైబర్ ఫినోలిక్ ఆమ్లం చాలా ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల కాలేయం ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. కాలేయానికి క్యాన్సర్ వంటివి రాకుండా కూడా కాపాడుతుందట.చేపలు, పౌల్ట్రీ వంటి వాటిలో లిన్ ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. ఇవి కామెర్లు సైతం రాకుండా అడ్డుకుంటాయి. వీటిని కామెర్ల బారిన పడ్డవారు కూడా తినవచ్చు.కామెర్ల వచ్చినవారు వేయించిన ఆహార పదార్థాలు కొవ్వు ఉన్న ఆహార పదార్థాలను అసలు ముట్టుకోకూడదు. ఇలాంటి ఆహార పదార్థాలు తింటే కాలేయం త్వరగా ఆహారాన్ని జీర్ణం చేసుకోవడం కష్టంగా మారుతుందట.పచ్చ కామర్ల సమస్య ఉన్నవారు రోజుకి కనీసం ఐదు లీటర్ల నీటిని తాగుతూ ఉండాలి.. ఇలా తాగడం వల్ల పచ్చ కామర్ల సమస్య తగ్గడానికి తక్కువ సమయం పడుతుంది. నీటిని ఎక్కువగా తాగడం వల్ల కిడ్నీలు కూడా చాలా ఆరోగ్యంగా ఉంటాయని ఇటీవలే ఒక పరిశోధనలు తేలింది.

# చిన్న పరిశ్రమలకు శరాఘాతం



భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఈ)లకు శరఘాతంగా మారాయి. యూఎస్ విధించిన 50 శాతం భారీ సుంకాలతో ఎంఎస్‌ఎంఈ ఎగుమతి దారులు తీవ్ర ఆందోళనకు గురవుతోన్నారు. ఇప్పటికే వేసిన సుంకానికి మరో 25 శాతం పెంచడంతో మొత్తం 50 శాతానికి చేరిన విషయం తెలిసిందే. ట్రంప్ చర్యలు అత్యంత షాకింగ్‌గా ఉన్నాయని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్‌ఐఈఓ) పేర్కొంది. "ట్రంప్ చర్యలు భారత ఎగుమతులకు తీవ్రమైన ఎదురుదెబ్బ. యూఎస్ మార్కెట్‌కు వెళ్తున్న మన ఎగుమతులలో దాదాపు 55 శాతం నేరుగా ప్రభావితమవుతాయి. ఎగుమతిదారులపై ఖర్చు భారం పెరగనుంది. దీనివల్ల తక్కువ సుంకాలను ఎదుర్కొనే దేశాల ఎగుమతిదారులతో పోలిస్తే మన ఎగుమతిదారులు 30–35 శాతం పోటీతత్వ నష్టాన్ని చవి చూడాల్సి ఉంటుంది' అని ఎఫ్‌ఐఈఓ డైరెక్టర్ జనరల్ అజరు సహారు తెలిపారు. అధిక టారిఫ్‌లు ముఖ్యంగా టెక్స్‌టైల్స్, మెరైన్ ఉత్పత్తులు (రొయ్యలు), లెదర్ రంగాలను తీవ్రంగా దెబ్బతీయనున్నాయి. ఆగస్టు 7 నుంచే తొలి దశ 25 శాతం సుంకాలు అమల్లోకి రావడంతో ఇప్పటికే అనేక ఆర్డర్లు నిలిచిపోయాయని పారిశ్రామిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ కొత్త సుంకాలతో భారతీయ వస్తువులు అమెరికాలో అత్యధిక దిగుమతి సుంకం రేటును ఎదుర్కొంటున్నాయి. ఇది బ్రెజిల్‌తో సమానంగా ఉంది. "ఎంఎస్‌ఎంఈలు నడిపే అనేక రంగాలకు ఈ ఆకస్మిక వ్యయాలు, టారిఫ్‌ల పెరుగుదలను భరించడం సాధ్యం కాదు. లాభాలు ఇప్పటికే తక్కువగా ఉన్నాయి. ఈ అదనపు దెబ్బ వల్ల ఎగుమతిదారులు దీర్ఘకాల క్లయింట్‌లను కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ అధిక సుంకాలతో దేశీయ ఎగుమతిదారులు ప్రత్యామ్నాయ మార్కెట్‌లను వెతుక్కోవాల్సి ఉంటుంది." అని అజరు సహారు పేర్కొన్నారు. యూఎస్ సుంకాలు సుమారు 47.6 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులను నేరుగా ప్రభావితం చేస్తాయి. ఇది భారతదేశ ఎగుమతులలో 55 శాతానికి సమానం. అందులోనూ ఎంఎస్‌ఎంఈలపై అధిక ప్రభావం ఉండనుందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.

# రీఎంట్రీ మూవీ ఇదేనా?



కొన్నేళ్ల పాటు తెలుగులో తిరుగులేని హవా సాగించింది బాలీవుడ్ భామ పూజా హెగ్డే. తెలుగులో తన తొలి మూడు చిత్రాలు ముకుంద, ఒక లైలా కోసం, దువ్వాడ జగన్నాథం ఆశించిన ఫలితాలు అందించకపోయినా.. ఆమె కెరీర్‌కు ఢోకా లేకపోయింది. 'దువ్వాడ జగన్నాథం' సినిమాలో సూపర్ సెక్సీగా కనిపించి కుర్రాళ్ల గుండెలకు గాయాలు చేసిన పూజాకు అవకాశాలు వరుస కట్టాయి. మహేష్ బాబు, ఎన్టీఆర్, ప్రభాస్ లాంటి టాప్ స్టార్లతో సినిమాలు చేసిందామె. కానీ ఒక దశలో వరుస ఫ్లాపులు రావడంతో పూజా కెరీర్ డౌన్ అయిపోయింది. కొన్నేళ్ల నుంచి తెలుగులో సినిమానే చేయలేదు పూజా. ఆ సమయంలో హిందీ, తమిళంలో మాత్రం బాగానే అవకాశాలు దక్కించుకుంది. తెలుగు రీఎంట్రీ గురించి వార్తలు వస్తున్నాయి కానీ.. అవేవీ నిజం కాలేదు. ఐతే ఈ మధ్య 'రెట్రో' ప్రమోషన్ల కోసం హైదరాబాద్ వచ్చిన పూజా.. తన రీఎంట్రీ తెలుగు మూవీ దాదాపు ఓకే అయినట్లు చెప్పింది. ఆ కబురు కోసమే తన ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు పూజా చేయబోయే తర్వాత తెలుగు సినిమా గురించి సమాచారం బయటికి వచ్చింది. ఆమె నితిన్ సరసన నటించబోతున్నట్లు తెలుస్తోంది. వరుస ఫ్లాపులతో సతమతం అవుతున్న నితిన్.. త్వరలోనే విక్రమ్ కుమార్ దర్శకత్వంలో సినిమాను మొదలుపెట్టబోతున్నాడు. వీరి కలయికలో వచ్చిన 'ఇష్క్' ఎంత పెద్ద హిట్టయిందో తెలిసిందే. మళ్లీ సుదీర్ఘ విరామం తర్వాత వీళ్లిద్దరూ కలిసి సినిమా చేయబోతున్నారు.

# మహేష్ అసలైన మలుపు



నిన్న 50వ పడిలో అడుగుపెట్టిన సూపర్ స్టార్ మహేష్ బాబుకి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. సెలబ్రిటీలతో మొదలుపెట్టి అతడు రీ రిలీజ్ థియేటర్లలో అభిమానుల దాకా అందరూ ఘనంగా జరుపుకున్నారు. అయితే అర్ధ శతాబ్దం పూర్తి చేసుకున్న సూపర్ స్టార్ కి ఇది ఎందుకు అసలైన మలుపు కానుందో చూద్దాం. పాతికేళ్ల నట ప్రస్థానంలో మహేష్ సోలో హీరోగా చేసినవి 28 సినిమాలే. వాటిలో ఒక్క రీమేక్ లేదు. పక్క భాషల నుంచి కథలు అద్దెకు తెచ్చుకుని సేఫ్ గేమ్ ఆడలేదు. హిందీ మార్కెట్ కోసం పాకులాడలేదు. ఆ మాటకొస్తే తనను కలిసిన ఎందరో బాలీవుడ్ మేకర్స్ కి సున్నితంగా నో చెప్పుకుంటూ వచ్చి ఓన్లీ తెలుగుతో గెలుస్తూ వచ్చాడు. ఇప్పుడు కోరుకున్న ఘడియ రానే వచ్చింది. ప్రపంచంలోని టాప్ క్లాస్ ఫిలిం మేకర్స్ సైతం ఎదురు చూస్తున్న ఎస్ఎస్ఎంబి 29 చేతికి దక్కింది. రాజమౌళి తన మరో కలల ప్రాజెక్టుకు మహేష్ బాబునే ఎంచుకున్నాడు. ఆర్ఆర్ఆర్ తో కేవలం పాటకు మాత్రమే ఆస్కార్ తెచ్చుకున్న జక్కన్న ఈసారి దర్శకత్వ అవార్డు వైపు గురి పెడుతున్నాడు. కేవలం ప్రీ లుక్ తోనే ప్రకంపనలు రేపుతున్నాడు. భారతీయ మూలాలు మర్చిపోకుండా తీసుకున్నది ఇండియానా జోన్స్ స్ఫూర్తినే అయినా మన నేటివిటీతో మన అడవి కథను గర్వంగా చూపించబోతున్నాడు. ఇప్పటిదాకా నార్త్ ని సీరియస్ గా తీసుకోని మహేష్ కు ఇప్పుడు ఏకంగా గ్లోబల్ గుర్తింపు రానుంది. నవంబర్ లో టీజర్ వస్తుందని రాజమౌళి సూచన ఇచ్చారు కాబట్టి ఫస్ట్ దర్శనం కోసం ఇంకో మూడు నెలలు ఎదురు చూడాల్సిందే. బాలనటుడిగా బుడిబుడి అడుగులు వేస్తూ, నాన్న కృష్ణతో కలిసి తెరను పంచుకుంటూ, అన్నయ్య రమేష్ విఫలమైన చోట తాను గెలవాల్సిన కర్తవ్యాన్ని గుర్తు చేసుకుంటూ ఇన్ని మైలురాళ్ళు దాటి గెలవడం ఫ్యాన్స్ నిత్యం గుర్తు చేసుకుంటూ ఉంటారు. అభాగ్యులైన చిన్న పిల్లల ప్రాణాలు కాపాడుతూ, వివాదాలకు దూరంగా ఉంటూ మహేష్ సాగిస్తున్న ప్రస్థానం వంద సినిమాలను చేరుకుంటుందో లేదో కానీ వందేళ్ల పాటు గుర్తుండిపోయే ల్యాండ్ మార్క్ మూవీస్ అందించే హామీ ఇస్తోంది.

# ఫ్యాన్ వార్స్‌కు చెక్ పెట్టిన ఎన్టీఆర్



తమ హీరో గొప్ప అంటే తమ హీరో గొప్ప అనుకోవడం ఒక లెక్క. అవతలి హీరోలను కించపరచడమే పనిగా పెట్టుకోవడం ఇంకో లెక్క. సోషల్ మీడియా పుణ్యమా అని వీరాభిమానుల్లో చాలామంది రెండో పనికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంటారు. ఇద్దరు హీరోలు కలిసి ఓ సినిమా చేస్తే.. అవతలి హీరోను డీగ్రేడ్ చేయడమే ధ్యేయంగా పని చేస్తుంటారు. జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ కలిసి చేసిన 'ఆర్ఆర్ఆర్' సినిమాలో ఎవరు హైలైట్ అయ్యారు.. ఎవరు మెయిన్ హీరో అనే విషయంలో ఏళ్ల తరబడి కొట్టుకుంటూనే ఉన్నారు. అది చాలదని తారక్.. బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న 'వార్-2' సినిమా విషయంలో కూడా ఇదే రచ్చ కొనసాగుతూ ఉంది. ఇక్కడ తారక్, హృతిక్ ఫ్యాన్స్ గొడవ పడినా ఒక అర్థం ఉందనుకోవచ్చు. కానీ తారక్ యాంటీ ఫ్యాన్స్ హృతిక్‌ను లేపుతూ, తారక్‌ను కించపరిచే ప్రయత్నం చేస్తుండడం గమనార్హం. వారితో తారక్ ఫ్యాన్స్‌కు గొడవ పడుతున్నారు. ఐతే ఈ అనవసర ఫ్యాన్ వార్స్ తారక్ దృష్టికి కూడా వచ్చాయేమో.. 'వార్-2' ప్రి రిలీజ్ ఈవెంట్లో ఈ అంశం మీద మాట్లాడాడు. 'వార్-2' నుంచి ఇటీవల రిలీజ్ చేసిన డ్యాన్స్ నంబర్లో ఎవరు హైలైట్ అయ్యారు అనే విషయంలో వాదనలు నడుస్తుండగా.. తారక్ వాటికి చెక్ పెట్టే ప్రయత్నం చేశాడు. ఈ పాటలో ఎవరు బాగా డ్యాన్స్ చేశారు అనే చర్చ అనవసరమని.. సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ చర్చ అభిమానులను తప్పుదోవ పట్టించేదని తారక్ అన్నాడు. ఈ పాట ఇద్దరు బెస్ట్ డ్యాన్సర్స్ కలిసి చేసిన సాంగ్ అని.. దాన్ని ఎంజాయ్ చేయాలని.. వాదనలు అనవసరమని తారక్ స్పష్టం చేశాడు.

# 'మరొక్కసారి'.. ఫీల్ గుడ్ లవ్‌స్టోరీ



నరేష్ అగస్త్య, సంజనా సారథి ప్రధాన పాత్రల్లో నటించిన ఫీల్ గుడ్ లవ్‌స్టోరీ 'మరొక్కసారి'. సి.కె.ఫిల్మ్ మేకర్స్ బ్యానర్‌పై బి.చంద్రకాంత్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం నితిన్ లింగుట్ల. ఇప్పటికే చిత్రీకరణను పూర్తి చేసుకున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులను శరవేగంగా జరుపుకుంటోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ మూవీకి భరత్ మాంచి రాజు సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రంలో మొత్తం ఆరు పాటలుం టాయి. ఈ పాటలను టాలీవుడ్ టాప్ సింగర్లు కార్తిక్, ప్రదీప్ కుమార్, దేవన్ ఏకాంబరం, జాస్సీ గిఫ్ట్ వంటి వారు పాటల్ని పాడారు. ఇప్పటికే పాటలకు సంబం ధించిన చిత్రీకరణ కూడా పూర్తయింది. అందమైన ప్రేమ కథా చిత్రానికి విజువల్స్ మరింత అందాన్ని తీసుకు రాబోతోన్నాయి. ఈ చిత్రాన్ని కేరళ, సిక్కిం, టిబెట్ సరిహద్దు ప్రాంతాల్లో చిత్రీకరించారు. ఇంత వరకు ఏ ఇండియన్ సినిమా కూడా షూటింగ్ చేయనటువంటి గురుడోంగ్మార్ లేక్ వంటి ప్రదేశంలో ఈ ఈ సినిమా చిత్రీకరణ జరుపుకోవడం విశేషం. 5,430 మీ. ఎత్తులో ఉండే గురుడోంగ్మార్ లేక్‌లో షూటింగ్ చేసిన మొట్టమొదటి ఇండియన్ మూవీగా ఈ చిత్రం నిలిచింది. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్ వచ్చింది. తాజాగా రిలీజ్ చేసిన టైటిల్ పోస్టర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ పోస్టర్‌ను చూస్తుంటే ఓ ఆహ్లాదకరమైన ప్రేమ కథను చూడబోతోన్నామని అర్థం అవుతోంది. త్వరలోనే చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు అని చిత్రయూనిట్ తెలిపింది. బ్రహ్మాజీ, సుదర్శన్, వెంకట్, వెంకట్ కాకమాను, దివ్యవాణి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరామెన్: రోహిత్ బచు, ఎడిటర్: చోటా కే ప్రసాద్.

# టిమ్ డేవిడ్ విధ్వంసం..




ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ టిమ్ డేవిడ్ మరోసారి బ్యాట్‌తో చెలరేగాడు. అంతర్జాతీయ టి20ల్లో సౌతాఫ్రికా జట్టుపై ఓ మ్యాచ్‌లో అత్యధిక సిక్సులు బాదిన ఆసీస్ బ్యాటర్‌గా చరిత్ర సృష్టించాడు. దీంతో ఆసీస్ మాజీ ఆటగాడు డేవిడ్ వార్నర్ పేరిట ఉన్న 16 ఏళ్ల రికార్డ్‌ను అధిగమించాడు. స్వదేశంలో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మూడు టి20ల సిరీస్‌లో భాగంగా ఆదివారం జరిగిన తొలి టి20లో హాఫ్ సెంచరీ చేయడం ద్వారా టీమ్ డేవిడ్ ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడిన టిమ్ డేవిడ్.. 52 బంతుల్లో 4 ఫోర్లు, 8 సిక్స్‌ల సాయంతో 83 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. డెవిడ్ వార్నర్ 2009లో సౌతాఫ్రికాతో జరిగిన టి20 మ్యాచ్‌లో 6 సిక్స్‌లు కొట్టాడు. తాజా మ్యాచ్‌లో టిమ్ డెవిడ్ 8 సిక్స్‌లు బాది ఆ రికార్డు బద్దలుకొట్టాడు. ఇక ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 178 పరుగులకు ఆలౌటైంది. టిమ్ డెవిడ్(83)తో పాటు కామెరూన్ గ్రీన్(35) మాత్రమే రాణించాడు. సాఫారీ బౌలర్లలో క్వెన మఫకా నాలుగు వికెట్లు పడగొట్టగా.. కగిసో రబడా రెండు వికెట్లు దక్కించుకున్నాడు, లుంగి ఎన్‌గిడి, జార్జ్ లిండే, సెనురన్ ఒక్కో వికెట్ పడగొట్టారు. అనంరతం లక్ష ఛేదనకు దిగిన దక్షిణాఫ్రిక నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 161 పరుగులే చేసింది. ఆస్ట్రేలియా బౌలర్లు సమష్టిగా రాణించడంతో లక్ష్యానికి 17 పరుగుల దూరంలో ఆగిపోయింది. సౌతాఫ్రికా బ్యాటర్లలో ర్యాన్ రికెల్టన్ (71), ట్రిస్టన్ స్టబ్స్(37)లు మ్రామే రాణించారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com